## బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఓటర్లను వెరిఫై చేయాలి

**: స్పెషల్ సమ్మరీ రివిజన్-2024 పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్**

**కర్నూలు, ఆగస్టు 23, ప్రభాతవార్త :** బూత్ స్థాయి అధికారులు తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి ఓటర్లను వెరిఫై చేసేలా చర్యలు చేపట్టాలని ఎన్నికల సిబ్బందిని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు స్పెషల్ సమ్మరీ రివిజన్-2024 పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులు తప్పనిసరిగా ఒక్కొక్క ఇంటిని వెరిఫై చేసిన తరువాత మాత్రమే ఆన్లైన్ నందు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఏ ఒక్క ఇంటిని వదిలి పెట్టకుండా తనిఖీ చేసేలా బూత్ స్థాయి అధికారులు చర్యలు తీసుకోనేల వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, రాజకీయ పార్టీ ప్రతినిధిలు అడిగిన ప్రశ్నకు జిల్లా కలెక్టర్ తెలిపారు. బిఎల్ఓలు ఆన్లైన్ నందు 78 శాతం నమోదు చేశారని, ఫిజికల్ గా (ఆఫ్లైన్) 98 శాతం నందు నమోదైన వాటిని కూడా వెరిఫై చేసి నమోదు చేయడం జరుగుతుందన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ పై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు బూత్ స్థాయి అధికారులు ప్రతి ఒక్కరితో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. సుమోటో డిలిషన్స్ /ఆడిషన్స్ లేకుండా చూడాలని ఎన్నికల సిబ్బందికి జిల్లా కలెక్టర్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్ పై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడంతో పాటు ప్రెస్ కాన్ఫరెన్స్ లు నిర్వహించాలని కోరగా అందుకు తగిన చర్యలు తీసుకునేలా మున్సిపల్ కమీషనర్ ను ఆదేశిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ నియోజికవర్గ స్థాయిలో జరిగే సమావేశాలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఆర్ఓ నాగేశ్వరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి పుల్లారెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గుప్తా , బిఎస్పి జిల్లా ఇంఛార్జి జి.అరుణ్ కుమార్, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ జనరల్ సెక్రెటరీ ఎల్వి.ప్రసాద్, బిజెపి పార్టీ ప్రతినిధి నరసింహ వర్మ, సిపిఎం పార్టీ ప్రతినిధి ఎం.రాజశేఖర్, ఎన్నికల సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.



## ఆకస్మిక తనిఖీ..!

**- సచివాలయ సిబ్బంది 3 గంటల అయినా విధులకు రాకపోవడంతో ఆగ్రహం..**

**- ప్రతి సచివాలయాలు 3 నుంచి 5 గంటల వరకు స్పందన కార్యక్రమం నిర్వహించాలి : జిల్లా కలెక్టరు**

**నంద్యాల విద్య, ఆగస్టు 23, ప్రభాతవార్తః** సచివాలయ సిబ్బంది క్రమశిక్షణతో అప్పగించిన పనులను నిర్ధేశిత కాలపరిమితి లోగ పూర్తి చేయాలని, విధుల పట్ల అలక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ సచివాలయ సిబ్బందిని హెచ్చరించారు. బుధవారం నంద్యాల పట్టణంలోని విద్యానగర్ లోని 24వ వార్డు సచివాల యాన్ని, వైయస్ ఆర్ నగర్‌లోని 34వ వార్డు సచివాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం 3 గంటల అయినా భోజనానికి వెళ్లిన సిబ్బంది ఏవరు రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిరోజు మధ్యా హ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు ప్రతి సచివాల యంలో స్పందన...

2లో



# యావత్ ప్రపంచం గ్రీన్ ఎనర్జీ వైపు దృష్టి..!

**- ఆంధ్రప్రదేశ్ అందులో నంబర్ వన్ కావడమే లక్ష్యం : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి**



**మానవ జీవనశైలిలో వచ్చిన మార్పులతో నెలకొన్న వాతావరణ కాలుష్యాన్ని ఎదుర్కొనేందుకు యావత్ ప్రపంచం పర్యావరణహిత శక్తి(గ్రీన్ఎనర్జీ)వైపు అడుగులు వేస్తోందని ఇందులో ఆంధ్రప్రదేశ్ నంబర్‌వన్‌గా నిలపడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వర్చువల్ ద్వారా ఉద్ఘాటించారు. జిల్లాలో ఏరోసిల్‌మిట్టల్, గ్రీన్ కో, ఎకోరన్ సంస్థల ఆధ్వర్యంలో పాణ్యం, అవుకు మండలాలతో పాటు బేతంచెర్ల మండలంలోని ముద్దవరంలో ఎకోరన్ ఏర్పాటుచేస్తున్న విండ్ పవర్,సోలార్ ప్రాజెక్టులను భూగర్భ ఇంధనశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి,ఏకోరన్ చైర్మన్ లక్ష్మిప్రసాద్ ఎర్నేనితో కలిసి వర్చువల్ ద్వారా బుధవారం శంకుస్థాపన చేశారు.**

**బేతంచెర్ల,ఆగస్టు23,ప్రభాతవార్త:** సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 36 గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ప్రైవేట్,ఎన్‌హెచ్‌పీసీ భాగస్వామ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్దం చేసిందన్నారు.ఇందులో ఇప్పటికే 29 ప్రాజెక్టులు వివిధ దశల్లో పనులు ప్రారంభించాయన్నారు.గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల వల్ల ఇంధన ఉత్పత్తి అధికమై తక్కువ ధరకే విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు అవకాశం కలిగిందన్నారు. ఇందులో భాగంగానే రూ.2.49లకు ప్రభుత్వం విద్యుత్ కొనుగోలుచేసి రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ ప్రాజెక్టులు కొనసాగినన్నాళ్లు రైతుల ఉచిత విద్యుత్‌కు ఎలాంటి ఢోకాలేదని సీఎం అన్నారు. ఎకోరన్‌తోపాటు ఇతర కంపెనీలు నంద్యాల జిల్లాలో స్థాపిస్తున్న ప్రాజెక్టుల ద్వారా దాదాపు 6వేల మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.వందల మంది రైతులకు సంవత్సరానికి ఎకరానికి రూ.31వేలు చొప్పున లీజు వస్తుందని అలాగే ప్రభుత్వ భూమికి ఇదే ధరతో ఆయా కంపెనీలు లీజు చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టులకు సహకరిస్తున్న రైతులకు ఉపాధి,యువతకు ఉద్యోగం, ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చడమే లక్ష్యమని ఆయన అన్నారు.అనంతరం ఎకోరన్ ఆధ్వర్యంలో రూ.11వేల కోట్లతో చేపడుతున్న 1000 మెగా వాట్ల విండ్,1000మెగావాట్ల సోలార్ ప్రాజెక్టుల ను చైర్మన్ లక్ష్మిప్రసాద్ ఎర్నేనితో కలిసి వర్చువల్ ద్వారా భూమిపూజ చేశారు. వర్చువల్ ద్వారా లక్ష్మిప్రసాద్ ఎర్నేనితో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ సంస్థకు చక్కని అవకాశాన్ని ఇచ్చిందని ప్రాజెక్టును 18 నెలల్లో పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి హామీ ఇవ్వడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ముందుగా కలెక్టర్ మన జీర్ జిలాని సామూన్,ఎంపి పోచా బ్రహ్మ నందరెడ్డి,సర్పంచ్ తిమ్మయ్య,ఎకోరన్ ప్రతిని ధులు సభా స్థలిలో జ్యోతిని వెలిగించి కార్యక్ర మాన్ని ప్రారంభించారు.సీఎం వర్చువల్ ద్వారా భూమిపూజ చేసిన అనంతరం ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,ఇతర నాయకులతో కలిసి వారు సభాస్థలిలో ఏర్పాటుచేసిన శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు.వారితోపాటు జెడ్పీటీసీ శివలక్ష్మి, ఎకోరన్ ప్రాజెక్టు మేనేజర్ వెంకట్,వైసీపీ నాయకులు కుమార్‌రెడ్డి, లక్ష్మికాంతరెడ్డి, ముర్తుజావలి,ఖాజా హుస్సేన్, మద్దిలేటిస్వామి ఆలయ చైర్మన్ బి.సీతారామ చంద్రుడు,అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జయహో భారత్..!

**: చంద్రయాన్ 3 సక్సెస్**

**: చందమామపై భారత్ చెరగని ముద్ర**



**కర్నూలు, ఆగస్టు 23, ప్రభాతవార్త :** కోట్లాదిమంది భారతీయుల నిరీక్షణ ఫలించింది. చందమామ చేతికి అందింది. జాబిల్లిపై త్రివర్ణ పతాకం సగర్వంగా ఎగిరింది. భారత్.. నింగిని జయించింది. ఇస్రో చేపట్టిన చంద్ర మండల యాత్ర- విజయ తీరాలకు చేరింది. ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్ 3 ల్యాండర్ మాడ్యుల్ ఈ సాయంత్రం 6:04 నిమిషాలకు జాబిల్లి మీద అడుగు మోపింది. చంద్రుడి ఆర్బిటర్ నుంచి ఒక్కో దశలో కిందికి దిగింది చంద్రయాన్ 3 ల్యాండర్ మాడ్యుల్ విక్రమ్. అవరోహణ క్రమంలో కిందికి దిగుతూ వచ్చింది. అప్పటివరకు అండాకారంలో పరిభ్రమిస్తూ వచ్చిన విక్రమ్ ల్యాండర్.. చంద్రుడి ఉపరితలానికి సమీపించిన వెంటనే వర్టికల్‌గా మారింది. నిట్టనిలువుకు చేరుకుంది. అక్కడే సగం విజయం సాధించినట్టయింది. అనంతరం ఒక్కో దశను అధిగమిస్తూ క్రమంగా చంద్రుడి ఉపరితలంపై అడుగు మోపింది. దీనితో- అప్పటివరకు పిన్ డ్రాప్ సైలెంట్‌గా కనిపించిన ఇస్రో మిషన్ కాంప్లెక్స్ మొత్తం హర్షధ్వానాలతో మారుమోగిపోయింది. శాస్త్రవేత్తలు పరస్పరం అభినందనలు తెలుపుకొన్నారు. ఈ ప్రయోగం సక్సెస్ అయినట్లు ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ప్రకటించారు. ఇప్పటి వరకు ఎవరూ వెళ్లని చంద్రుడి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా విక్రమ్ ల్యాండర్‌ను సాఫ్ట్ ల్యాండింగ్ చేసింది...

2లో

## శ్రీమఠం హుండీ ఆదాయం రూ.2.40 కోట్లు



**మంత్రాలయం,ఆగస్టు 23,ప్రభాతవార్త:** దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో ఆగస్టు నెల(22రోజులు)కు గాను రూ.2.40, 63,919 హుండీ ఆదాయం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్కె శ్రీనివాసరావు బుధవారం విలేకరులకు తెలిపారు.ఇందులో బంగారం 65 గ్రాములు,వెండి 85 గ్రాములు భక్తులు కానుకల రూపంలో సమరి ్పంచినట్లు వెల్లడించారు.ఈ హుండీ ఆదాయాన్ని శ్రీమఠం బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు

## కెసికెనాల్‌లో పడి.. ఇద్దరు వ్యక్తులు మృతి



**బండిఆత్మకూరు, ఆగస్టు 23, ప్రభాతవార్తః** మండలంలోని శింగవరం గ్రామంలో ఉన్న కెసికెనాల్ ప్రవాహంలో పడి బుధవారం ఇద్దరు వ్యక్తులు గల్లంతు అయి మృతిచెందారు. వీరు బండిఆత్మకూరు మండలంలోని జ్యోతిస్కూల్ నందు గోపినాథ్‌రెడ్డి డ్రైవర్‌గాను సతీష్ క్లీనర్‌గా పనిచేస్తున్నారు. ఉదయం గోపినాథ్‌రెడ్డి పొలంలో వరినారు వేయడానికి ఇద్దరు కలిసి వెళ్లారు. పనిముగించుకొని వచ్చేసమయంలో కాళ్లుచేతులు శుభ్రం చేసుకోవడానికి కెసికెనాల్ వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు సతీష్ అందులోపడి కొట్టుకుపోతుండగా పక్కనే ఉన్న గోపినాథ్‌రెడ్డి అతన్ని రక్షించడానికి కెసికెనాల్‌లో దూకి కాపాడే ప్రయత్నంలో ఇద్దరు మృతిచెందారు. మృతులు సతీష్ కరిమద్దెల గ్రామానికి, గోపినాథ్‌రెడ్డి పార్నపల్లె గ్రామానికి చెందిన వారు విషయం తెలుసుకున్న బండిఆత్మకూరు ఎస్ఐ మల్లికార్జున సంఘటన స్థలానికి చేరుకొని కెసికెనాల్ నీటి ప్రవాహం తగ్గించి మృతదేహాలకోసం గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతు అయిన సమీపంలోనే ఇద్దరు మృతదేహాలు లభ్యమం అయ్యాయి.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను నంద్యాల ప్రభుత్వాసుపత్రికి

## విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి



**కర్నూలు విద్య, ఆగస్టు 23, ప్రభాతవార్తః** విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అవర్చుకోవాలని వక్తలు అభిప్రాయపడ్డారు. స్థానిక మధవనగర్‌లోని నారాయణ పాఠశాలలో ఏజిఎం రమేష్ కుమార్ అదేశాల మేరకు బుధవారం ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ అధ్వర్యంలో కెబినెట్ ఇన్వలేషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎంపికైన విద్యార్థులను విశ్రాంత డిఏఓ రామయ్య, రిటైర్డు ప్రొఫెసర్ పుణ్యశేషుడు, అగ్రికల్చర్ జేడి చిన్న నారాయణ, వైద్యులు జిసి సుబ్బరాయుడు అభినందించారు. ఇందులో భాగంగా ఎంపికైన హెడ్‌బాయ్ హెడ్ గర్ల్‌ను సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ దుర్గాలక్ష్మీ, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరీ, రాధా, నాగరాజులు పాల్గొన్నారు.

## ఈ నెల 25 నుండి ఎస్సై అభ్యర్థులకు దేహ ధారుఢ్య పరీక్షలు

**: కర్నూలు ఏపీఎస్పీ 2వ బెటాలియన్‌లో ఏర్పాట్లను పరిశీలించిన డిఐజి సెంథిల్ కుమార్, ఎస్పీ కృష్ణకాంత్**



**కర్నూలు, ఆగస్టు 23, ప్రభాతవార్త :** పోలీసు నియామక పక్రియలో భాగంగా రాయలసీమ జోన్ కు సంబంధించి ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 25 నుండి దేహదారుడ్య పరీక్షలు జరగనున్నాయి. ఈ సంధర్భంగా బుధవారం కర్నూలు ఏపీఎస్పీ 2వ బెటాలియన్‌లో కర్నూలు రేంజ్ డిఐజి, జిల్లా ఎస్పీ ఏర్పాట్లను ఆరా తీసి, పరిశీలన చేశారు. పోలీసు అధికారులకు పలు సూచనలు చేసి దిశా నిర్దేశం చేశారు. దేహ దారుఢ్య పరీక్షల దగ్గర ఏలాంటి పొరపాట్లకు తావు లేకుండా టైమింగ్ టెక్నాలజీ వారితో సాంకేతికంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. దేహాదారుడ్యు పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు వెరిఫికేషన్ కోసం ఖచ్చితంగా ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావాలని తెలిపారు. సిసికెమెరాల పనితీరు, సెన్సార్లు, అత్యవసర పరిస్థితులలో ఏదైనా జరిగితే అంబులెన్స్, డాక్టర్స్ వైద్య సదుపాయాలు ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎత్తు, బరువు, చాతీ కొలతల పరికరాలను పరిశీలించారు. డిఎస్పీ స్థాయి అధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. పోలీసు నోటిఫికేషన్ ప్రకారం ఆగష్టు 25 వ తేది నుండి సెప్టంబర్ 20 వ తేది వరకు ఈవెంట్స్ జరుగుతాయన్నారు. సమస్యలపై అప్పీల్ చేసుకునే వారు రిక్విజేసేన్ రాసి ఇచ్చి చివరి తేది సెప్టంబర్ 21 వ తేదిన రావలయునని తెలియజేశారు. ఈ సంధర్భంగా కర్నూలు రేంజ్ డిఐజి మాట్లాడుతూ ... ఎస్సై ఈవెంట్స్ కు రాయలసీమ రేంజ్‌లో 16,108 మంది అభ్యర్థులు పాల్గొననున్నారు. 14,011 మంది పురుషులు, 2,097 మంది మహిళ అభ్యర్థులు పాల్గొంటున్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నారు. దేహ దారుడ్య పరీక్షల నిర్వహించే ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి పటిష్ట చర్యలు చేపట్టారు. నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎస్సై ఈవెంట్స్ నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

1.అభ్యర్థులు టెన్త్ మార్క్స్ లిస్ట్ మరియు ఇంటర్మీడియట్ ఒరిజినల్ మార్క్స్ లిస్ట్ .2.డిగ్రీ మార్క్స్ లిస్ట్, ప్రొవిజినల్ లేదా ఒరిజినల్ డిగ్రీ సెర్టిఫికేట్స్ . 3.కుల దృవీకరణ పత్రము కమ్యూనిటి సెర్టిఫికెట్స్. 4.క్రిమి లేయర్ సెర్టిఫికేట్ తీసుకోని రావాలి మరియు ఆ సర్టిఫికేట్ తప్పకుండా తీసుకొని రావాలి.5. స్టడీ సర్టిఫికేట్ 4 వ తగతి నుండి 10 వ తరగతి వరకు. 6.ఒరిజినల్ ఆర్మీ ,నేవీ మరియు ఎయిర్ ఫోర్స్ సెర్టిఫికేటేలు ఏ.బి.సి సెర్టిఫికేట్లు. సర్వీస్ సర్టిఫికేట్లు 7.ఒరిజినల్ ట్రైబల్ సర్టిఫికేట్ లు/ ఏజెన్సీ ఏరియా సర్టిఫికేట్. 8. పోలీసు ఎగ్జిక్యూటివ్ , చిల్డ్రన్ ఆఫ్ పోలీసు పర్సనల్ , పోలీసు మినిస్ట్రియల్ .9. ఎక్స్ సర్వీస్ మెన్. మెరిటోరియస్ స్పోర్ట్స్. 10. స్కోరు కార్డ్ ( ఒరిజినల్ రిజల్ట్) . 11. స్టేజ్-1 అప్లికేషన్ .12.స్టేజ్-2 అప్లికేషన్ .పోలీసు అధికారులు ఎస్సై ఈవెంట్స్ కు వచ్చే అభ్యర్థులకు పలు సూచనలు చేశారు.

1) ప్రవేశ ద్వారం దగ్గర ఎస్సై ఈవెంట్స్ అడ్మిట్ కార్డు చూపించి ఎపిఎస్పీ 2 బెటాలియన్ లోకి రావలయును. అభ్యర్థులను ఉదయం 5 గంటల నుండి అనుమతించడం జరుగుతుంది. 2) సర్టిఫికెట్స్ వెరిఫై చేసిన తర్వాత శారీరక కొలతలు తీసుకుంటారు. (ఎత్తు, చాతీ, బరువు కొలతలు). ఇందులో అర్హత సాధిస్తే వేలి ముద్రలను బయోమెట్రిక్ తీసుకుంటారు. 3) 1600 మీటర్ల పరుగు , 100 మీటర్ల పరుగు , లాంగ్ జంప పరీక్షలు ఉంటాయి. 4).1600 మీటర్ల రన్నింగ్ చేయకపోతే ఎస్సై ఈవెంట్స్ నుండి డిస్ క్వాలిఫై చేస్తారు. 5) ఈ వెంట్స్‌కు అర్హత సాధించిన వారి యొక్క సర్టిఫికెట్స్‌ను కంప్యూటర్స్‌లలో స్కాన్ చేసి అప్ లోడ్ చేసిన తర్వాత ఈవెంట్స్ పాసైన రిజల్ట్ సర్టిఫికెట్ ఇస్తారు. మెయిన్స్ పరీక్షకు అర్హత సాధిస్తారు. ఈ కార్యక్రమంలో సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్ పటేల్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ టి. సర్కార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ జి.నాగబాబు, డిఎస్పీలు విజయ శేఖర్, యుగంధర్ బాబు, ఇలియాజ్ భాషా, కృష్ణమోహన్ , డిపిఓ ఏవో సురేష్ బాబు, (తూనికలు, కొలతలు) లీగల్ మెట్రాలజి అసిస్టెంట్ కంట్రోలర్ శ్రీరాములు, కర్నూలు పట్టణ సిఐలు, ఆర్ ఐలు, ఆర్ ఎస్సైలు ఉన్నారు.



## బిల్లులు రాలేదంటూ లక్షల నిధులు వృదా..!



**ఆత్మకూరు ఆగష్టు23,ప్రభాతవార్త:** లక్షల రూపాయాలు నిధులు ఖర్చు చేస్తూ చిన్న పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించే లక్ష్యంతో వైసిపి ప్రభుత్వం ముందుకు వెల్తూంటే మరో వైపు బిల్లులు రాలేదంటూ కాలయాపన చేస్తూ లక్షల నిధులను వృదా చేస్తున్న ప్పటికి భవనాలు ప్రారంభోత్సవానికి నోచుకోవడం లేదు. ఆత్మకూరు మండల పరిది లోని కరివేన గ్రామ పరిధిలో మజార గ్రామమైన చరకకాలనీలో వైసిపి ప్రభుత్వంలో గత మూడేల క్రితం ప్రీస్కూలు చదువులు చిన్న పిల్లలకు అందించాలంటూ నూతన భవనంను నిర్మించే దిశగా పనులను చేపట్టారు. ఈ అంగన్‌వాడి కేంద్రం ప్రస్తుతం విష స్వరాలకు పక్షులైన పావురాలకు, కాకులకు కొంగలకు గోరింకలకు ఇతర పిట్టలకు నిలయంగా మారిందని చెప్పవచ్చు. తలుపు తెరచి లోపలకి వెల్లితే దుర్వాసన వెదజలడంతో చిన్న పిల్లలు, బాలింతలు, గర్బవతులు ఇక్కడ నిలచి ఉండలేక పోతున్నారు. ప్రస్తుతానికి ఈ అంగన్‌వాడి కేంద్రాని మరోచోట ఏర్పాటు చేయడంతో చుట్టు పక్కల ఇల్లలో నివాసం ఉండే వారు గుడ్ల వాసన పిల్లలు చేసే అల్లరులకు ఉండలేక పోతున్నామని కాలనీ వాసులు మీడియాకు తెలియజేశారు. నూతన భవనం ప్రారంబోత్సవానికి నోచుకోక ముందే అక్కడక్కడా నాణ్యత లోపాలు ఉండడంతో బీటలు వారి కల్లకు కట్టిన్నట్లు కనిపిస్తుంది. ఈ అంగన్‌వాడి కేంద్రానికి వెంటిలేటర్స్ బండ చట్టం, ఇవని లేకపోవడంతో పక్షులు, గబ్బిలాలు, విష స్వరాలకు నిలయంగా ఈ నూతన భవనంను లక్షలు రూపాయాలు ఖర్చు చేసి నిర్మించారంటూ పలువురు విమర్శలు చేస్తున్నారు.

## అసమర్థ పాలనను మానుకోండి - మాజీ ఎమ్మెల్యే బివి

**నందవరం, ఆగష్టు 23, ప్రభాతవార్తః** మీ అసమర్థ పాలనను వైసీపీ నాయకులు మానుకొండని మాజీ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిలకల్లో గురురాఘవేంద్ర ప్రాజెక్టు, హాలహర్వి దేశాయ్ చెరువులను ఆయన పరిశీలించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ గతంలో మాజీ మంత్రి వర్యులు బివి మోహన్‌రెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెరువులకు నీరు పంపిణి చేయలేక ఉన్నా వాటిని ఊడగొట్టె విధంగా వైసీపీ ప్రభుత్వం చేస్తుందన్నారు. చిలకలదోన గురురాఘవేంద్ర ప్రాజెక్టు కడుగమ్మ ఎవరు అబ్బసొమ్మని మీరు ఇష్టానుసారంగా తొలగించారని అధికారులపై మండిపడ్డారు. గురురాఘవేంద్ర ప్రాజెక్టు ద్వారా నందరం, మాచాపురం, ఇబ్రహింపురం గ్రామాల ప్రజలకు సుమారు 350



ఎకరాలకు సాగునీరు అందించే విధంగా ప్రాజెక్టు నిర్మాణాన్ని తెలుగదేశం ప్రభుత్వం హయాంలో నిర్మిస్తే కేవలం 5 లేక 6 మంది రైతులకు పంట నష్టపరిహారం వైసీపీ ప్రభుత్వం చెల్లించలేక నిర్మించిన కడగమ్మను జి ఆర్ బి అధికారులచే పడగొట్టించడం చాల విడ్డూరమన్నారు. ఈ ప్రభుత ్వంలో ఉన్న చెరువులను కాపాడుకోలేక పెద్దలు చెప్పిన సామెత లాగ కన్నతల్లికి అన్నం పెట్లలేనివారు పిన్నమ్మకు బంగారు గాజులు తెచ్చినట్టుగా ఈప్రభుత్వం వ్యవహారిస్తోందన్నారు. గురురాఘవేంద్ర ప్రాజెక్టు అధికారులపై అక్రమంగా పడగొట్టిన కడగమ్మ నిర్మించేంతవరకు న్యాయపోరాటం చేస్తామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాచాపురం మాజీ సర్పంచ్ కాశీం వలి, నందరం నాగరాజు గౌడ్, ముగతి ఈరన్నగౌడ్, నడిపి పీరసాబ్, వలిబాష, కనకవీడు డబ్బాఈరన్న, కెవిపిఎస్ రాజు, ఇబ్రహింపురం శంకరమ్మ, గాలేన్న, మాచాపురం టిడిపి కార్యకర్తలు, మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, వెంకటరాముడు, నాగేష్, రంజాన్, మహ్మాద్ బాష, కాలేబు, దావీదు, దేవ సహాయం తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు స్ఫూర్తి

**: కలెక్టర్ డా.సృజన**



**కర్నూలు, ఆగస్టు 23, ప్రభాతవార్త :** టంగుటూరి ప్రకాశం పంతులు రాష్ట్రానికి చేసిన సేవలు నేటి తరం స్ఫూర్తి తీసుకొని వారు చూపిన మార్గంలో నడవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 152వ జయంతిని పురస్కరించుకుని టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ డా.జి.సృజన మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు మద్రాసులోని సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో బ్రిటీష్ వారిని ఎదిరించి వారి తుపాకీకి ఎదురుగా నిలిచి, తన గుండెను చూపిస్తూ దమ్ముంటే కాల్చాలని నిలిచారు, వారి ధైర్య సాహసాలకు మెచ్చి ఆంధ్ర ప్రజలు ఆయనకు ఆంధ్రకేసరి అనే బిరుదునిచ్చి గౌరవించారు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర పోషించి, ఆంధ్రరాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పదవిని అలంకరించారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వర రావు, బీసీ సంక్షేమ అధికారి వెంకట లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.




# విరాళాల దాతలకు స్వామివారి దర్శనంకు ఇక్కట్లేందుకు స్వామి...?





శ్రీశైలం,ప్రాజెక్ట్స్,ఆగస్టు23,ప్రభాతవార్త

శ్రీశైల మల్లన్నకు విరాళాలు ఇచ్చే దాతలకు స్వామివారి దర్శనంకు ఇక్కట్లేందుకు స్వామి...? అంటూ హైదరాబాద్‌కు చెందిన విరాళం అందించిన ఓ భక్తుడు తమ ఆవేదన వెల్లబుచ్చడం గమనార్హం. శ్రీశైలం ఓ మహాపుణ్య క్షేత్రం శ్రీస్వామిఅమ్మవార్ల దర్శన భాగ్యం కొరకు తెలుగు జిల్లా సంఖ్యలో ఆయా రాష్ట్రల నుండి తరలివస్తుంటారు. శ్రీస్వామి అమ్మవార్ల దర్శనా భాగ్యం అనంతరం తమ సంకల్పం కలిగించే తరుపు విరాళాలు అందించి తమను చల్లగా దీవించుస్వామి అని వేడుకుంటారు. విరాళాలు అందించే క్రమంలో నిత్యాన్నదాన ప్రసాద వితరణ, గోసంరక్షణకు, తదితర విరాళాలను దేవస్థానంలో అందిస్తు ఉంటారు. ఈక్రమంలోనే లక్ష రూపాయల విరాళంను అందించిన దాతలకు దేవస్థానం నుండి డోనర్ కార్డును కూడా అందిస్తుంటారు.ఈ నేపధ్యంలోనే దాతలకు దేవస్థానం తరుపున శ్రీస్వామిఅమ్మవార్ల స్పర్శదర్శనం కలిగించే అవకాశం కల్పించడం ఆనవాయితీగా ఉంది.గతంలో విరాళాల దాతలకు శాశ్వత దర్శనభాగ్యం కల్పిస్తు అప్పటి పాలకులు నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం. అది కాస్త కాల క్రమేణా 10 సంవత్సరాల వరకే అని కుదించినట్లు తెలిసింది.ఈక్రమంలోనే విరాళాల దాతలు దేవస్థానం ఇచ్చిన డోనర్ కార్డులతో శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనబాగ్యం కొరకు వస్తే అధికారుల నుండి చీదరింపులకు గురి కావడం జరుగుతుందని ఓ దాత తమ ఇబ్బందిని వెల్లబుచ్చడం గమనార్హం.దాతలుగా దర్శనం కొరకు వస్తే ఎటువంటి సమయ పాలన అనేది దేవస్థానం నిర్ణయించకుండా గంటల కొద్ది క్యూ కంపార్ట్మెంట్లు లో కూర్చోబెడుతూ,తదుపరి శ్రీస్వామివారి దర్శన భాగ్యం కొరకు వెళితే కనీసం అక్కడ స్వామివారి వద్ద మంచినీళ్లతోనైన అభిషేకం చేసుకునే అవకాశం కూడా ఇవ్వకుండా దర్శనం భయటకు నెట్టడం జరుగుతుందని దాత తమ ఆవేదన వెల్లబుచ్చడం జరుగుతుంది.దాతలను ఆ మర్యాదకరంగా చూడడం సరికాదని తమ అభిప్రాయాన్ని వెల్లబుచ్చడం జరిగింది.దేవస్థానం అధికారులు ఇప్పటికైన స్పందించి లక్ష రూపాయలు విరాళాలను అందించిన దాతలకు ఒక సమయం అంటూ నిర్ణయించి, దాతలు మంచినీళ్లతో అభిషేకం చేసుకునే అవకాశం కల్పించి దర్శనం త్వరితగతిన జరిగే విధంగా దేవస్థానం అధికారులు నిర్ణయం తీసుకుంటే బాగుటుందని మల్లన్న దాతలు కోరుతున్నారు.

## ఆకస్మిక తనిఖీ..!

(తరువాయి) కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించినప్పటికి సిబ్బంది అలసత్వంగా రావడంతో అసంతృప్తి వ్యక్తం చేసి మరోసారి పునరావృతమయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్పందనకు సంబంధించిన రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. బడిఈడు పిల్లల నమోదు (గ్రాస్‌ఎన్‌రోల్‌మెంటు సర్వే) పర్యవేక్షిస్తు పట్టణంలో ఇంకా 2500 మంది పిల్లల నమోదును వెంటనే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని డిఇఒ సుధాకర్‌రెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక విద్యలో బడిఈడు పిల్లల నమోదు వందశాతం పూర్తి కావాలన్నారు. పట్టణంలోని అన్నివార్డు సచివాలయాలను తనిఖీచేసి సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. బిఎల్ఓల రిజిస్టర్‌లను తనిఖీచేస్తు స్వయంగా ఓటర్ల జాబితా సవరణకు ఇంటింటికి వెళ్ళి విచారించి నమోదు చేయాలని ఆదేశించారు. పట్టణంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేస్తున్నారని తెలియగానే మిగతా సచివాలయాల సిబ్బంది గైర్హాజరయిన వారికి ఫోన్లు చేసి వెంటనే హాజరుకావాలని వారికి సమాచారం ఇచ్చారు.కలెక్టర్ కూడ 24వవార్డులోని సచివాలయం తనిఖీచేసి వైయస్ఆర్‌నగర్ 34వ వార్డు సచివాలయాన్ని తనిఖీచేయడం పట్టణంలోని సచివాలయాల సిబ్బంది అలర్ట్ అయ్యారు.

## జయహో భారత్..!

(తరువాయి) దీంతో ఇస్రో సహా యావత్ భారతావని ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ అపూర్వ క్షణాల కోసం వేచిచూసిన కనులు.. ఆనంద భాష్పాలతో నిండిపోయాయి. ఏపీలోని శ్రీహరికోటలోని అంతరిక్ష కేంద్రం నుంచి జూలై 14న మధ్యాహ్నం 2:35 గంటలకు 140 కోట్ల మంది ఆశలను జాబిల్లిపైకి తీసుకెళ్లిన చంద్రయాన్-3.. విజయవంతంగా చంద్రుడి ఉపరితలంపై తాకింది. ఈ సాయంత్రం 5:44 గంటలకు ల్యాండింగ్ ప్రక్రియ ప్రారంభం అయింది. కీలకమైన నాలుగు దశలను దాటి 6:03 గంటలకు విక్రమ్ ల్యాండర్ చంద్రుడి ఉపరితలంలో అడుగు పెట్టింది. దీంతో ఇస్రో కేంద్రం సహా దేశవ్యాప్తంగా సంబరాలు జరుపుకుంటున్నారు. ఇప్పటి వరకు అమెరికా, చైనా, రష్యా దేశాలు మాత్రమే చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ చేశాయి. కానీ చంద్రుడి దక్షిణ ధ్రువానికి ఏ దేశమూ చేరుకోలేకపోయింది. ఇటీవలే రష్యా పంపిన లూనా -25 చంద్రుడి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసేందుకు ప్రయత్నం చేసినా.. ఆఖరి సమయంలో సాంకేతిక సమస్యలు తలెత్తి, చంద్రుడి ఉపరితలాన్ని ఢీకొట్టింది. అయితే చంద్రయాన్-3 ద్వారా భారత్.. చంద్రుడి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసింది. ఫలితంగా ఈ ఘనతను సొంతం చేసుకున్న తొలి దేశంగా భారత్ సృష్టించింది. మరియు చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన నాలుగో దేశంగా రికార్డు సృష్టించింది. భారత అంతరిక్ష చరిత్రలో ఇదో సువర్ణ అధ్యాయం. అంతరిక్ష యాత్రలో చరిత్ర సృష్టించిన ఇస్రోకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. దేశవ్యాప్తంగా ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు. శాస్త్రవేత్తలకు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు చెబుతున్నారు. ఇస్రోకు ప్రముఖులు అభినందనలు తెలియజేస్తున్నారు.

## ట్రాక్టర్‌ను ఢీకొన్న బస్సు

– గాయపడ్డ రైతు

**చాగలమర్రి,ఆగస్టు23,ప్రభాతవార్త:** మండలంలోని మల్లేవేముల గ్రామ సమీపంలో పొలంలోకి వెలుతున్న ట్రాక్టర్‌ను వెనుకవైపు నుంచి ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో గ్రామానికి చెందిన రైతు అజిముద్దీన్ తీవ్రంగా గాయాలపాలయ్యాడు.స్థానికుల తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన అజిముద్దీన్ అనే రైతు బుధవారం పొలానికి ట్రాక్టర్‌లో బయలుదేరాడు.స్థానిక ఎస్‌ఎస్ ట్యాంకు సమీపానికి చేరుకుని పొలంలోకి ట్రాక్టర్ దిగుతుండగా అదే మార్గంలో ప్రొద్దుటూరు నుంచి ఆళ్లగడ్డకు వెలుతున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది.దీంతో తీవ్రంగా గాయపడిన రైతును చాగలమర్రి కేరళ ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమించడంతో వెంటనే నంద్యాలకు తరలించారు.ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

## ప్రజలకు అందుబాటులో ఉండాలి

**చాగలమర్రి,ఆగస్టు23,ప్రభాతవార్త:** మండలంలోని సచివాలయాల్లో పనిచేసే సిబ్బంది ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపిపి వీరభద్రుడు సూచించారు.మండలంలోని శెట్టివీడు గ్రామ సచివాలయాన్ని ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీచేసి వివిధ రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ సచివాలయాలకు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని సిబ్బందికి సూచించారు.ప్రజలు తెచ్చే సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం సచివాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఆధార్ క్యాంప్‌ను పరిశీలించారు.ఈ రోజు వివిధ సచివాలయాల్లో జరుగుతున్న ఆధార్ ప్రత్యేక క్యాంప్‌ను ఎంపిడివో మహబూబ్ దౌలా తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న,మండల పరిషత్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ హరికిషన్,సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా గంజహళ్లి బడేసాహెబ్ పెద్ద ఉరుసు

**గోనెగండ్ల ఆగస్టు 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గంజహళ్ళి గ్రామంలో వెలసిన శ్రీశ్రీ మహ్మాత బడేసాహెబ్ స్వాముల వారి పెద్ద ఉరుసు మహోత్సవం బుదవారం అంగరంగవైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో ఈ ఉరుసును భక్తులు ఘనంగా నిర్వహిస్తారు.స్వామివారు ఈ మాసంలోనే జీవసమాధి ఆయ్యారని పీఠాధిపతి చిన్నముద్గొల్ స్వామి తెలిపారు.ఉరుసు సందర్భంగా వారి జీవ సమాదిని ప్రత్యేక పూలతో అలంకరించారు.ప్రత్యేక ప్రార్థనలు చేశారు.చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్దఎత్తున హజరై స్వామివారి మొక్కులు తీర్చుకున్నారు.ఏలాంటి అవా ంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకున్నారు.

**స్వామి వారికి వెండిపాదములు సమర్పణ :** పార్లపల్లి గ్రామానికి చెందిన త్రివిక్రం రెడ్డి,ప్రతాపరెడ్డి,అరంజ్యోతిలు మొక్కుబడిలో బాగంగా పెద్ద ఉరుసు సందర్భంగా రూ.70వేలు విలువ చేసే వెండి పాదుకలను పీఠాధితి చిన్న ముద్గొల్ స్వామి,ధర్మకర్త కుబేరరెడ్డి సమక్షంలో స్వామి జీవసమాదికి అమర్చారు.దీంతో భక్తులు ప్రతి ఒక్కరు స్వామి వారి పాదాలను దర్శించుకునేందుకు వీలు కలుగుతుంది.వీరి వెంట దర్గా సొసైటి అధ్యక్షుడు బడేసాహెబ్ ఉన్నారు.

## తప్పిపోయిన గెదేలను గుర్తించి తీసుకువెళ్లండి

**చాగలమర్రి,ఆగస్టు23,ప్రభాతవార్త:** మండలంలోని పాడి రైతులకు చెందిన గెదేలు తప్పిపోయి ఉంటే గుర్తించి వారి గెదేలను తీసుకువెళ్లాలని గాజగూడూరు గ్రామ ప్రజలు బుధవారం తెలియజేశారు.గ్రామ ప్రజల వివరాల మేరకు కడప జిల్లా రాజుపాలెం మండలం గాజుగూడూరు గ్రామంలో నలుగు పెద్ద బర్రెలు,మూడు దూడలు తప్పిపోయి వచ్చాయని వాటిని గ్రామ పెద్దల సమక్షంలో బందెలదొడ్డిలో ఉంచామని ఎవరైనా మండల పాడిరైతులు తమ గెదేలు తప్పిపోయిన వారు గాజగూడూరు గ్రామ పెద్దలను సంప్రదించాలని వారు కోరారు.

## చంద్రబాబును రాష్ట్రం నుండి తరిమికొట్టాలి.. చైర్మన్ సుభాష్ చంద్రబోస్

**ఎమ్మిగనూరు క్రైం,ఆగష్టు 23 ప్రభాతవార్తః**

వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును రాష్ట్రం నుండి తరిమికొట్టాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దూర్ సుభాష్ చంద్రబోస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని సోమప్ప హాలు నందు బడుగు,బలహీన వర్గాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సామాజిక న్యాయం జగనన్నతోనే సాధ్యం అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దూర్ సుభాష్ చంద్రబోస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల రాజకీయ, సామాజిక, ఆర్థిక భవిష్యత్తు కోసం వచ్చే ఎన్నికల్లో బిసి,ఎస్‌సి,ఎస్‌టి మైనార్టీలంతా ఐక్యమై వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్ళి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. వైసిపి ప్రభుత్వంతో బడుగు వర్గాలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందన్నారు. ఏదో ఒక విధంగా ప్రజలను మభ్యపెట్టి ఓట్లు పొందాలన్న ఉద్దేశ్యంతో ఎన్నెన్నో ఉచిత హామీలు ప్రకటిస్తున్న చంద్రబాబు నాయుడు హామీలను ప్రజలెవ్వరూ నమ్మరని తెలిపారు. గతంలో 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు ఎంతవరకు హామీలను నెరవేర్చాడో ప్రజలందరికీ తెలుసు అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నికల హామీలన్నింటిని నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాలు గెలవడమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సలహ మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, వివిధ గ్రామల నుండి వందలాధి మంది నాయకులు పాల్గోన్నారు.

## వైభవంగా పులిగట్టు ఆంజనేయస్వామి జాతర

**కౌతాళం, ఆగస్టు23, ప్రభాతవార్త ;** మండలంలోని ఎరిగేరి గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీ పులిగట్టు ఆంజనేయస్వామి జాతర వేడుకలను నిర్వహించారు. బుధవారం ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం పరుగుపందెంలో మొదటి బమమతిని విజేత పెద్దతుంబళం తిమ్మయ్యకి 12 తులాల వెండి కడిమి, విన్నర్‌కప్ (మొదటి బహుమతి ప్రదాత 12 తులాల వెండి కడిమి ఎరిగేరి హోటల్ రవి), రెండో బహుమతి విజేత ఎరిగేరి నింపిగి శీనుకి రన్నర్ కప్‌ను టీడీపీ పార్టీ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లూరి వెంకటపతిరాజు ప్రదానం చేశారు. ఈ జాతర కార్యక్రమంలో టీడీపీ డాక్టర్ సెల్ అధ్యక్షులు డా.రాజానంద్, టీడీపీ మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి అబ్దుల్‌రహిమాన్, ఎరిగేరిబసవరాజు, హోటల్ రవి, డేవిడ్, సీఎం రమేష్, స్వామిదాసు, పూజారి రమేష్, శెట్టి, గోవిందు, పులికొండ, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## పట్టుదల,క్రమశిక్షణలతోనే విజయం తమ సొంతం

**బనగానపల్లె, ఆగస్టు23,ప్రభాతవార్త:** విద్యార్థులు పట్టుదల,క్రమశిక్షణలతోనే విజయం సాధించవచ్చునని జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జేఎస్ఎస్ బ్రహ్మనందాచారి అన్నారు.బుధవారం బనగానపల్లె మండలంలోని పలుకూరు జిల్లా పరిషత్ పాఠశాల నందు బ్రహ్మనందాచారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గద్వాల పట్టణానికి చెందిన విద్యావారధి ఫౌండేషన్ చైర్మన్ సుబ్బరాజు సహకారంతో 10వ తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు వందసూత్రాల ఎండమూరి వీరేంద్రనాథ్ రచించిన పుస్తకాలను పంపిణీ చేస్తూ వారికి విద్యాఆవశ్యకత పై సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బ్రహ్మనందాచారి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోనే ఉజ్వలభవిష్యత్తు సాధ్యమవుతుందన్నారు. అలాగే క్రమశిక్షణ,పట్టుదల,కృషితోనే విజయం మీ సొంతం అవుతుందన్నారు.ఈ పుస్తకం మీకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.పాఠశాల హెచ్‌ఎం బి.గౌరిశంకర్ మాట్లాడుతూ 10వ తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులకు వంద సూత్రాల పుస్తకాలు అందించిన దాత సుబ్బరాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు.విద్యార్థులు కష్టపడితే విజయం సొంతమవుతుందన్నారు.విద్య ఆవశ్యకత,ప్రభుత్వం కల్పించే సదుపాయాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.సుస్మిత, వి.శ్రీనివాసరెడ్డి,కె.సి.నందప్ప,బి.చంద్రశేఖర్,ఏ.రామసుబ్బయ్య,కె.గోపాల్‌లు పాల్గొన్నారు.

## శ్రీశైలం దేవస్థానానికి తహశిల్దార్ విరాళం

**మంత్రాలయం,ఆగస్టు 23,ప్రభాతవార్త:** శ్రీశైలం భ్రమరాంబికాదేవి,మల్లికార్జున స్వామి ఆలయానికి మంత్రాలయం తహశిల్దార్ దేవ చంద్రశేఖర్ బుధవారంవిరాళం అందజేశారు.శ్రీశైలం ఆలయంలో భక్తులకు అమలు చేస్తున్న ఉచిత అన్నదానం పథకానికి తహశిల్దార్ రూ.30,000 విరాళంగా ఇచ్చారు.నగదురసీదుతో పాటు ఆలయం తరుపున శాలువా,ప్రసాదాన్ని తహశిల్దార్‌కు అందజేసినట్లు శ్రీశైల పాలక మండలి సభ్యులు సుజాత శంకర్ తెలిపారు.

## సేవాదృక్పదం పెంపొందించుకోవాలి

**నంద్యాల సిటి, ఆగష్టు 23, ప్రభాతవార్తః** సమాజంలో ప్రతిఒక్కరు తమ వంతు అపదలో ఉన్నవారికి చేయూతనందించాలని టిడిపి నాయకుడు తాటికొండ బుగ్గరాముడు తెలిపారు. బుధవారం పట్టణంలోని శిల్పానగర్‌లో విభిన్నప్రతిభావంతుల సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులను ప్రభుత్వం అన్నిరకాలుగా ఆదుకోవాలన్నారు. అంతేకాక సమాజంలో వున్న వ్యక్తులు కూడ దివ్యాంగులకు గౌరవ మర్యాదలు ఇచ్చి వారి అభివృద్దిలో పాలు పంచుకోవాలన్నారు. 50 మంది దివ్యాంగులకు దుస్తులను పంపిణి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అర్గనైజర్ జాషువ, మోజష్, సుధాకర్, రాజు, పాస్టర్ యేసన్న, ప్రసంగి, రాధ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ సారధులు.. సచివాలయ కన్వీనర్లు..

**కోసిగి, ఆగష్టు 23, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల చెంతకు చేరేలా కృషి చేస్తున్న సంక్షేమ సారధులు సచివాలయ కన్వీనర్ల అని, వీరికి తోడు గృహ సారధులు, వాలంటరీలు కూడా సంక్షేమ పథకాల రథసారధులని, అందరు కలసి రాష్ట్రంలో జగనన్న, నియోజకవర్గంలో బాలనాగిరెడ్డిల గెలుపుకు కలసికట్టుగా కృషి చేయాలని వైకాపా మండల ఇంచార్జ్ మురళీమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు.. బుధవారం సాయంత్రం 'మా నమ్మకం నీవే జగనన్న అనే నినాదంతో జరుగుతున్న జెసిఎస్ (జగనన్న కన్వీనర్ సారధులు) నమోదు కార్యక్రమంలో మురళీమోహన్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏర్పాటు అయిన కన్వీనర్లు, సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటికే చేరేలా కృషి చేయాలన్నారు.. ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి నియోజకవర్గంలోని ప్రతి కన్వీనర్, గృహ సారధులకు మరింత చేరువలో ఉంటూ వారి శ్రేయస్సును కోరుకుంటున్నాడన్నారు.. ముఖ్యంగా జగనన్న పాలనలో మండల ఇంచార్జ్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులను దృష్టిలో ఉంచుకుని వారికి ఉచితంగా జీవిత బీమా సౌకర్యం కల్పించడం ఎంతో శుభపరిణామమన్నారు..ఇకపై రానున్న రోజుల్లో అటు జగనన్న, ఇటు ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి కార్యకర్తలకు మరింత చేరువలో అండగా నిలుస్తారని, కావున అందరూ కలసికట్టుగా సమిష్టి కృషితో ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.. సంక్షేమ పథకాలు నిరంతరంగా మన ఇంట్లో వారికి అందాలంటే రాష్ట్రంలో మరోసారి జగనన్న ముఖ్యమంత్రి కావాల్సిందేనన్నారు.. ఈ సమావేశంలో ఎంపీపీ లవకుశ ఈరన్న, వైకాపా నాయకులు నాడిగేని నాగరాజు, చూడి బసిరెడ్డి, ఆయా గ్రామాల గృహ సారధులు, సచివాలయల కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు..

## పనిచేయని వాలంటీర్లు తప్పుకోండి

– వాలంటీర్ల విధులపట్ల ప్రదీప్‌రెడ్డి ఆగ్రహం

**పెద్దకడబూరు,ఆగస్టు 23,ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలకపాత్ర పోషించే వాలంటీర్లు తరచుగా విధులకు డుమ్మాకొడుతూ ప్రజలకు అందుబాటులో లేని వాలంటీర్లు తక్షణమే తప్పుకోవాలని వారిస్థానంలో కొత్తవారిని తీసుకుంటామని వైసిపి యువ నాయకులు ప్రదీప్‌రెడ్డి అన్నారు.బుధవారం ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ఎంపిడిఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో ప్రదీప్‌రెడ్డి గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.గ్రామంలో పనిచేస్తున్న కొంతమంది వాలంటీర్లపై ప్రజలు ఫిర్యాదులు చేశారు.వాలంటీర్ల నిర్లక్ష్యం వల్లే సకాలంలో తమకు సంక్షేమ పథకాలు అందలేకపోతున్నాయని ప్రజలు మొరపెట్టుకోవడంతో వాలంటీర్లపై ప్రదీప్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.పనిచేయని వాలంటీర్లు వివరాలను సేకరించి కొత్తవారిని తీసుకోవాలని ఎంపిడిఓకు విజ్ఞప్తి చేశారు.గ్రామంలో తీగునీటి సమస్య పరిష్కారానికి ఎంఎల్‌ఏ సొంత నిధులతో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు.అలాగే డ్యామేజ్ అయిన విద్యుత్ పోల్స్‌ను తొలగించి నూతన పోల్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు.అర్హులైన ప్రతిఒక్కరూ పించన్లు,రేషన్ కార్డుల కొరకు సచివాలయాలకు వెళ్ళి ధరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైసిపి నేతలు పురుషోత్తంరెడ్డి,రాంమోహన్‌రెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి,గజేంద్రరెడ్డి,చంద్రశేఖర్,సహకార సంఘం అధ్యక్షులు రవీంద్ర, ఎల్లప్ప చిన్న వీరేష్,బొడ్డన్న,యోహాను,ఇసాక్,కడబూరి,మహదేవ్ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## చంద్రయాన్ ల్యాండింగ్ లైవ్ చూసి ఆనందం వ్యక్తం చేసిన విద్యార్థులు

**నంద్యాల విద్య, ఆగష్టు 23, ప్రభాతవార్తః** ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఉత్కంఠ రేపిన చంద్రయాన్ 3 బుధవారం సాయంత్రం 5.44 గంటలకు ల్యాండింగ్ ప్రక్రియ ప్రారంభం కాగ 6.04 గంటలకు చందమామను చంద్రయాన్-3 చంద్రునిపై కాలుమోపుతూ సూపర్ సక్సెస్‌గా నిలిచింది. సక్సెస్‌ఫుల్‌గా విక్రమ్ సాఫ్ట్ ల్యాండింగ్ కావడం లైవ్‌లో చూసిన పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు పాలకులు, అధికారులు, ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. నంద్యాల్లో జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్, జేసి తాటిమాకుల రహుల్‌కుమార్‌రెడ్డి, డిఆర్‌డిఏ పిడి శ్రీధర్‌రెడ్డి, డిఇఓ సుధాకర్‌రెడ్డి, డిపిఆర్‌ఓ మల్లిఖార్జునలు చంద్రయాన్-3 సక్సెస్ అయిన కారణంగా కలెక్టరు కార్యాలయంలో ఆనందం వ్యక్తం చేస్తు స్వీట్స్‌ను పంపిణి చేశారు. నరాలు తేగే ఉత్కంఠ మధ్య ఈచంద్రయాన్ -3 విక్రమ్ సాఫ్ట్ ల్యాండ్ కావడం విశేషం. సాఫ్ట్ ల్యాండింగ్‌కోసం 20 నిమిషాలు సమయం తీసుకుంది. బండరాళ్లు, గుంతలు లేని స్థలం చుసుకొని క్షేమంగా దిగిన విక్రమ్ ల్యాండ్ భారతదేశం సరికొత్త చరిత్ర సృష్టించిందని చంద్రడిపై కాలుమోపిన నాల్గవదేశంగా భారతదేశం ప్రపంచంలో చిరస్థాయిగా నిలిచిపోనుంది. చంద్రుడిపై రెండువారాల పాటు ఈరోవర్ పరిశోధనలు జరుపుతుంది. దక్షిణ ధృవంపై మట్టిని అన్వేషించనున్న ఈప్రజ్ఞాన్‌రోవర్ మంచులో గడ్డకట్టిన అణువులపై అన్వేషణ చేసే వివిధ ఫోటోలను ఇస్రోశాస్త్రవేత్తలకు పంపుతుంది. ఈచరిత్ర అంతరిక్షంలో భారత ప్రతిష్టను చాటిచెప్పింది. ఇక నేటి నుంచి 14 రోజులు పాటు జాబిల్లిపై రోవర్ పరిశోధనలు జరపనుంది.

## బాల్యవివాహాల నిరోధక చట్టం కింద అవగాహన సదస్సు

**నంద్యాల రూరల్, ఆగష్టు 23, ప్రభాతవార్తః** బాల్య వివాహాల నిరోధకచట్టం కింద పోలూరు గ్రామం నందు జీవన జ్యోతి ఒకేషనల్ ఇన్సిట్యూషన్ నందు బాల్య వివాహాల నిరోధక చట్టం గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సు నందు బాల్య వివాహాలు చేసుకుంటే వచ్చే సమస్యలు గురించి తరువాత డెమో చేసి చూపించడం జరిగింది. తరువాత బాల్య వివాహాల నిరోధక చట్టం ఎప్పుడు వచ్చింది. దాని వల్ల ఏవరు శిక్షార్హులు, బాలికలకు ఎటువంటి ఇబ్బందులు వస్తాయి, బాల్యవివాహాల వల్ల నష్టాలు, పిల్లలందరికి అవగాహన కల్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో సిడిపిఓ జీవనజ్యోతి ఒకేషనల్ ఇన్సిట్యూషన్ హెడ్ సుగుణ, ఎస్బిజి డిస్ట్రిక్ కో-ఆర్డినేటర్ విజయ్, సూపర్‌వైజర్ విజయ్, ఆరోగ్యమ్మ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. ఈఅవగాహన సదస్సుకు సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొని భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు.పిల్లలు కూడ చాల ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. ఈవిషయాలపై అక్కడి పిల్లలు కూడ మంచిగా రెస్పాండ్ అయ్యారు.ఈవిషయంలో పిల్లలు ఆ చట్టం ఎప్పుడు వచ్చింది బాల్య వివాహాలు చేస్తే రెండు సంవత్సరాలు జైలు శిక్ష, లక్షరూపాయల జరిమాన ఉంటుందని తల్లిదండ్రులపై కూడ చట్ట పరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. జిల్లాస్థాలో ఏవరు ఉంటారు. ప్రాజెక్టు, మండలస్థాయిల్లో ఏవరు ఉంటారనేదానిపై పిల్లలకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు జరిగితే పిల్లలు 1098, 100, 181కు కాల్‌చేస్తే తక్షణమే అధికారులు రెస్పాండ్ అయి బాల్యవివాహాలు జరగకుండా అడ్డుకుంటారని తెలిపారు. అధికారులతో పాటు విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై అనవసర ఆరోపణలు చేస్తే ప్రజలే బుద్ధిచెబుతారు

**పత్తికొండ,ఆగస్టు 23,ప్రభాతవార్త :** పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవిపై ప్రతిపక్ష నాయకులు అనవసర ఆరోపణలు చేస్తే వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఎంపిపి నారాయణదాసు,వైకాపా జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు,మండల కన్వినర్ కారం నాగరాజులు అన్నారు. బుధవారం స్థానిక వైకాపా కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీదేవి 16నెలల పాటు అన్ని గ్రామాల్లో తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకున్నారన్నారు. చివరి దశలో పత్తికొండ మండలం పుచ్చకాయలమాడ గ్రామంలో గడప గడప కార్యక్రమం నిర్వహిస్తున్న తరుణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేసి అల్లర్లు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. అదే గ్రామంలో వైసిపి పార్టీ తరుపున 400పైచిలుకు ఓట్లను ఎమ్మెల్యే శ్రీదేవికి వచ్చాయన్నారు. ఆ గ్రామంలో వైసిపి పార్టీకి బలం తక్కువగా ఉన్నా అభిమానులు, సానుభూతిపరులు ఎమ్మెల్యే శ్రీదేవికి ఓటు వేయడం జరిగిందన్నారు. టిడిపి నాయకులు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని పుచ్చకాయల మాడ గ్రామంలో ప్రజలు ఎమ్మెల్యే శ్రీదేవిని ఆదర్శిస్తుంటే ఆ గ్రామంలో ఉన్న టిడిపి నాయకులు ఓర్వలేక గ్రామస్తులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. టిడిపి ఇమేజ్ తగ్గుతున్న తరుణంలో తెదేపా నాయకులు వైసిపి పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మహిళా ఎమ్మెల్యే అని చూడకుండ తెదేపా నాయకులు ఆమె రాళ్లు విసిరినా ఎమ్మెల్యే శ్రీదేవి కార్యకర్తలను శాంతింపచేస్తూ మనం ఎలాంటి గొడవలకు పోకూడదని ఆ గ్రామప్రజలపై ఎలాంటి కేసులు పెట్టకూడదని చెప్పడం జరిగిందన్నారు. ఆమె పెద్దమనసు చేసుకుని గ్రామంలో గడప గడప కార్యక్రమం చేపట్టి గ్రామస్తులకు సంక్షేమ పథకాలను వివరించారు. ఇప్పటికైనా తెదేపా నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్,గాంధీరెడ్డి, అంజినేయ,శ్రీనివాసులు,లలితా హోటల్ రామచంద్ర,బాబు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రయాన్-3 భారతీయులకు గర్వకారణం

**ఆదోని రూరల్,ఆగస్టు 23,ప్రభాతవార్త**

భారత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 కార్యక్రమం దిగ్విజయం కావాలని బుధవారం పట్టణంలోని శ్రీ చైతన్య-1,శ్రీ చైతన్య-2 పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ హరికృష్ణ,గౌసియా ఖానమ్‌లు మాట్లాడుతూ ముందుగా చంద్రయాన్-3 తయారు చేయడానికి కృషి చేసిన భారత సైంటిస్టులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. చంద్రుడుపై కాలు మోపుతున్న చంద్రయాన్-3 కార్యక్రమాన్ని వీక్షించేందుకు కోట్లాదిమంది భారతీయులు ఎంతో ఆసక్తితో,ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారన్నారు. ఇస్రో చైర్మన్ సాయినాథ్,ప్రాజెక్టు డైరెక్టర్ వీరముద్వేల్,విఎస్ఎస్‌సి డైరెక్టర్ ఉన్ని కృష్ణ నాయర్,విఆర్‌ఏసి డైరెక్టర్ శంకర్‌ల ప్రోత్సాహం,కృషితోనే చంద్రయాన్-3 ప్రయోగం జరిగిందన్నారు. చంద్రయాన్-3 ఉద్దేశ్యం చంద్రునిపై ఆక్సిజన్ మరియు నీటిని కనుగొనడం,చంద్రునిపై శాశ్వతమైన కాలనీ నిర్వహించేందుకు చేస్తున్న అధ్యయనమని విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి ఏడాది ఎన్ఏఎస్ఏ ప్రాజెక్టులను విద్యార్థులతో చేయించి,ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు వారికి పంపడం జరుగుతుందన్నారు. ప్రపంచంలో ఎందరో విద్యావంతులు ఎన్ఎస్ఎస్ ప్రాజక్టుకు పంపిస్తున్నారని అందులో శ్రీ చైతన్య పాఠశాల నుంచి 75శాతం ప్రాజెక్టులను ఎంపిక చేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ అశోక్ కుమార్,అకాడమిక్ డీన్ వీరారెడ్డి,మెహబూబ్ అలీ,విజయలక్ష్మి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోరుకు మరమత్తులు

**ఆలూరు రూరల్,ఆగస్టు 23,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మూసానపల్లి గ్రామంలో పంచాయతీ బోరు కాలిపోవడంతో మరమత్తులు చేయించినట్లు సర్పంచ్ పార్వతి,వైసిపి నాయకులు సోములు తెలిపారు. గ్రామస్తులు బోరు కాలిపోవడం జరిగిందని తమ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి బోరుకు రిపేరి చేయించడం జరిగిందని వారు తెలిపారు.

## విధ్యుత్ సరఫరాపై రైతులు సహకరించాలి

**నందికొట్కూరు,ఆగష్టు 23,ప్రభాతవార్త:** రైతులకు అంధిస్తున్న విధ్యుత్ సరఫరాపై రైతులు సహకరించాలని రెండు గ్రూపులుగా చేసి ఇస్తున్నామని విధ్యుత్ ఎడిఇ శ్రీనువాసులు తెలిపారు. బుధవారం విధ్యుత్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతు కృష్ణపట్నంలో మెగావాట్ల, కడప, విజయవాడలో దాదాపు 2వేల మెగావాట్ల విధ్యుత్ నిలిచి పోయిందని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా రెండు గ్రాపులుగా 4-11 గంటల వరకు అనంతరం 11 నుండి 6 గంటల వరకు విధ్యుత్ ఇస్తున్నామని రైతులు దీనికి సహాకరించాలని ఉత్పత్తి తగ్గడం వలనే ఇలాంటి పరిస్థితి వచ్చిందని ఆయన తెలిపారు.

## బాల్యవివాహాలను అరికట్టాలి

– గ్రామ/వార్డు సచివాలయాల ఇంచార్జ్ డిఎల్‌డిఓ బాలకృష్ణారెడ్డి

**తుగ్గలి,ఆగస్టు 23,ప్రభాతవార్త :** బాల్యవివాహాలను అందరు కలిసికట్టుగా అరికట్టాలని గ్రామ/వార్డు సచివాలయాల ఇంచార్జ్,డిఎల్‌డిఓ బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన తుగ్గలిలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రవి, ఎంపిడిఓ సావిత్రిల ఆద్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన,రక్తహీనత నివారణలపై ఆయా శాఖల అధికారుల మండల స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతుంటాయని బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బాల్యవివాహాలతో పిల్లల బంగారు భవిష్యత్తు దెబ్బతింటుందని దీంతో ప్రజలకు బాల్యవివాహాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మల్లికార్జున,అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విధ్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**మాధవరం(మంత్రాలయం),ఆగష్టు 23,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న జిల్లా పరషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఎమ్మిగనూరు మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.స్టడీ మెటీరియల్ పంపిణీ చేసేందుకు కృషిచేసిన ఉపాధ్యాయులు నీలకంఠకు ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ స్టడీ మెటీరియల్ ద్వారా విధ్యార్థులు చక్కగా చదువుకొని ఉత్తీర్ణత సాధించాలని హెచ్‌ఎం భోజరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షఫి,పిఈటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జాబిల్లిపై జయకేతనం

– చంద్రుడిపై కాలుమోపిన విక్రమ్ అసాధ్యాన్ని..సుసాధ్యం..చేసిన భారత్..

**హొళగుంద,ఆగస్టు 23,ప్రభాతవార్త :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) చరిత్ర సృష్టించిందని మాల మహానాడు జిల్లా కార్యదర్శి హెబ్బటం వన్నూరప్ప తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ముందుగా భారత శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలోని అగ్రరాజ్యాలే చేతులెత్తేసిన చంద్రుని దక్షిణ ధృవంలో అడుగుపెట్టిన తొలిదేశంగా భారత్ నిలిచిందన్నారు. బుధవారం సాయంత్రం 5.44గంటలకు ఇస్రో ల్యాండింగ్ ప్రక్రియను ప్రారంభించి 6.09గంటలకు ల్యాండర్ విజయవంతంగా జాబిల్లిపై దిగిందన్నారు. ల్యాండింగ్ మోడల్స్‌కు ఆటోమెటిక్ ల్యాండింగ్ సీక్వెన్స్ (ఏఎల్ఎస్)కమాండ్‌కు పంపించిందన్నారు. దీనిని అందుకున్న ల్యాండర్ మాడ్యుల్ ఏఐ ద్వారా సాఫ్ట్ ల్యాండింగ్ ప్రక్రియను మొదలు పెట్టిందన్నారు. ల్యాండర్ పొజిషిన్ డిటెక్షన్ కెమెరా (ఎల్‌పిడిసి),కెఏ బ్యాండ్ అండ్‌లేజర్ బేస్ట్ అల్టిమీటర్ వంటి సాధనాలతో ఘన లక్ష్యాన్ని చేరుకుందన్నారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) మరిన్ని ప్రయోగాలు చేసి దేశానికి మరింత మంచిపేరు తీసుకురావాలని కోరుకున్నారు.

## చంద్రయాన్-3 విజయవంతంపై సంభరాలు

**నందికొట్కూరు,ఆగష్టు 23,ప్రభాతవార్త:** భారతదేశం అత్యంత ప్రతిషాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 మిషన్ ల్యాండర్ మాడ్యుల్ జాబిల్లి దక్షణ ధ్రువంపై బుధవారం విజయవంతంంగా అడుగుపెట్టడంతో సంభరాలు అంబరాన్ని అంటాయి. పట్టణంలోని బసిరెడ్డి డిగ్రీ మెమోరియల్ డిగ్రీ కళాశాలలో డైరెక్టర్లు, అద్యాపక బృందం, విద్యార్థులు ఆనందోత్సహాంతో చేసిన సంభరాలు అంబరాన్ని అంటాయి. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుంచి గత నెల 14న చంద్రయాన్-3 మిషన్ ప్రయోగించి 41 రోజులు ప్రయాణం చేసి జాబిల్లిపై ఇజయవంతంగా అడుదుగుపెట్టడం పట్ల ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. జయహో భారత్ జయహో ఇస్రో అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ సూదిరెడ్డి, రమేష్‌రెడ్డి, శ్రీనాథ్, సరళాదేవి, ప్రిన్సిపాల్ జాన్‌ఏలిషాబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల హక్కులకై పోరాడేది ఏఐఎస్‌ఎఫ్ ఒక్కటే

– వెల్దుర్తి మండల నూతన కమిటీ ఎన్నిక...

**వెల్దుర్తి,ఆగస్టు23,ప్రభాతవార్త :** స్థానిక జూనియర్ కళాశాల సమావేశ భవనంలో బుధవారం వెల్దుర్తి మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.వెల్దుర్తి మండల అధ్యక్షులు సుమంత్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న,సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల హక్కులకై పోరాడేది ఏఐఎస్‌ఎఫ్ ఒక్కటే అన్నారు.విద్యారంగ సమస్యలపై పోరాటం చేద్దామన్నారు.అనంతరం వెల్దుర్తి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.మండల అధ్యక్ష,కార్యదర్శులుగా సుమంత్,సుమన్‌లు,మండల కోశాధికారిగా సుధీర్,మండల ఉపాధ్యక్షులుగా చరణ్,సూర్యప్రకాష్,సుకన్య,మండల సహాయ కార్యదర్శులుగా గౌతమి హెచ్‌డి,శ్రీను,సుదర్శన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ,రైతుసంఘం నాయకులు మాధవక్రిష్ణ,డి.రాజు,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## తేళ్లపూరి సుబ్బరాయుడిని పరామర్శించిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

**బనగానపల్లెరూరల్,ఆగస్టు23,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణానికి చెందిన తేళ్లపూరి సుబ్బరాయుడిని బుధవారం బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పరామర్శించారు.ఈ మేరకు తేళ్లపూరి సుబ్బరాయుడు రెండవ కుమార్తె లక్ష్మి హైమావతి ఆకస్మికంగా మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న బీసీ రాజారెడ్డి సుబ్బరాయుడు నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు.అలాగే వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని సూచించారు.చిన్న వయస్సులోనే లక్ష్మిహైమావతి ఆకస్మికంగా మృతి చెందడం బాధాకరమని బీసీ రాజారెడ్డి అన్నారు.

## కురువలకు రెండు అసెంబ్లీ స్థానాలు కేటాయించాలి..!



**ఎమ్మిగనూరు ,ఆగష్టు 23 ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో కర్నూలు జిల్లాకు రెండు పార్లమెంట్ అసెంబ్లీ స్థానాలు, ఒక ఎంపీ టికెట్లను అన్ని రాజకీయ పార్టీలు కేటాయించాలని కురువ కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బుల శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దిలేటి, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు యాపిల్ ల్యాబ్ భీరప్ప, యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రామకృష్ణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి రఘురాంలు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని గురు కోచింగ్ సెంటర్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కురువ కులస్తులను కర్నూలు జిల్లాలో ఒక ఎంపి, రెండు అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని, లేని పక్షంలో అన్ని రాజకీయ పార్టీలకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామన్నారు. కులస్తులను ఓటు బ్యాంకు కు మాత్రమే రాజకీయ పార్టీలు వాడుకుంటున్నాయని, సర్పంచ్, ఎంపిటీసి, జడ్పీ స్థాయిలోనే వారికి పదవులు ఇస్తున్నారని చట్ట సభలో పంపించడానికి ఏ రాజకీయ పార్టీ ముందుకు రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. యువజన సంఘం అధ్వర్యంలో మండల స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి కురువ కులస్తులను ఐక్యం చేయడానికి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా కర్ణాటక రాష్ట్రంలోని బెల్గాంలో అక్టోబర్ 2,3వ తేదిల్లో జరుగు షెపర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి వంద వాహనాల్లో బయలుదేరునున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కురువ సంఘం నాయకులు నరసింహ, గోపాల్, బనవాసి నరసింహ, గంగులపాడు భీరప్ప, యాదగిరి, పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## జోలదోరాశిని అన్ని విదాలుగా
## అబివృద్ధి చేసి చూపిస్తా-సర్పంచు ఈర్నపాటి



**కోవెలకుంట్ల,ఆగష్టు 23,ప్రభాతవార్త :** జోల దోరాశి గ్రామాన్ని అన్ని విదాలుగా అబివృద్ధి చేసి చూపించి నా జన్మభూమి రుణము తీర్చుకుంటానని సర్పంచు ఈర్నపాటి నాగేంద్రకుమారు అన్నారు. గతంలో ఇక్కడ సర్పంచుగా ఎన్నికైన బాగ్యలక్ష్మమ్మ దీర్ఘకాలిక సెలవులపై వెళ్లడము అమె స్థానము ఉపసర్పంచుగా ఉన్న ఈర్నపాటి నాగేంద్రకుమారుకు డిపిఓ సర్పంచుగా కొనసాగాలని అనుమతి మంజూరు చేయడముతో బుదవారము పంచాయితీ సెక్రటరీ రఫీ అయనకు బాద్యతలు అప్పగించారు. ఈసందర్భముగా ఈర్నపటి ఇంటి వద్ద నుండి బారీ ర్యాలీతో గ్రామ పంచాయితీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ వైసిపి మండల పారిట అద్యక్షులు భీమిరెడ్డి ప్రతాపరెడ్డి కోవెలకుంట్ల మేజరు పంచాయితీ ఉపసర్పంచు జిసిఅర్ సూర్యనారాయణరెడ్డి ఈర్నపాటి సుబ్బరాయుడు వెంట రాగా నాగేంద్రకుమారుసర్పంచుగా బాద్యతలు స్వీకరించారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ ఈ జోలదోరాశి గ్రామానికి నాక ంటే ముందుకు ఎంతో మంది గొప్ప నాయకులు సర్పంచుగా పని చేశారు వారి అడగుజాడలో నడచుకుంటు గ్రామాన్ని అన్ని విదాలు అబివృద్ధి చేస్తానని చెప్పారు. కేంద్రము ఇచ్చే విదులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుండి యంయల్ఎ కాటసాని రామిరెడ్డి సహకారముతో అబివృద్ధి చేస్తానని చెప్పారు.

## ఉషామనోవికాస్ అశ్రమంలో వికలాంగులకు అన్నదానం



**నంద్యాల రూరల్, ఆగష్టు 23, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని చామలకాల్వ సెంటర్లో వున్న ఉషామనోవికాస్ ఆశ్రమంలో ఉన్న వికలాంగుల విద్యార్థులకు శ్రీశైలయాదవ నిత్యాన్నదాన సత్రం జనరల్ సెక్రెటరీ గొర్ల సత్యనారాయణయాదవ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ అనాధ పిల్లలకు కడుపు నింపడం నాకు ఎంతో సంతోషాని ్న కలిగించిందని తెలిపారు. ఈకార్యక్రమంలో లక్ష్మణ్‌కుమార్, వెంకటసుబ్బయ్య, బోధనం చంద్రశేఖర్‌యాదవ్, ఉషా మనోజ్ మనోవికాస్ చైర్మన్, మరియు స్వాతి పాల్గొని అశ్రమంలో ఉన్న పిల్లలతో వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. భవిష్యత్తులో వారు ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసేవారికి ప్రతిఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈకార్యక్రమంలో మనోవికాస్ అశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు హెచ్ఐవి పట్ల అవగాహన కలిగి ఉండాలి



**ఆళ్లగడ్డ, ఆగష్టు 23, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి అదేశాల మేరకు,జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ విభాగం సహకారంతో చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటి అధ్వర్యంలో ఆళ్లగడ్డ సబ్ జైల్ అవరణలో హెచ్ఐవి/ఎయిడ్స్, సుఖవ్యాధులు, రక్తదానం, టిబిపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రతిఒక్కరు హెచ్ఐవి పట్ల అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచా ్చరు. కార్యక్రమంలో సొసైటి ప్రాజెక్టు మేనేజర్ వర్ధనాచారి మాట్లాడుతూ ప్రతిఒక్కరు హెచ్ఐవిపట్ల అవగాహన కలిగి ఉండాలని, యువకులు చర్చించుకోవడం ద్వారా అపోహ అనుమానాలు తొలగిపోతాయని పేర్కొన్నారు. ఎయిడ్ ్స బాధితులకు ప్రభుత్వం ఉచితంగా యాంటిరెట్రో ట్రీట్‌మెంట్ దా ్వరా మెడిసిన్ అందిస్తుందన్నారు. సబ్ జైల్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలు అవరాదన్నారు. జీవితం ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సబ్‌జైల్ సిబ్బంది, చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటి సిబ్బంది పాల్గొన్నారు.

## రాబోయే శతాబ్ది ఉత్సవాల సందర్బంగా
## దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు



**కర్నూలు విద్య, ఆగష్టు 23, ప్రభాతవార్త:** రాబోయే శతాబ్ది ఉత్సవాల సందర్భంగా దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలని విశ్వహిందూ పరిషత్ సభ్యులు పేర్కొన్నారు.విశ్వహిందూ పరిషత్ అఖిల భారతీయ కార్యదర్శి, సేవా కన్వీనర్ కర్నూలు పర్యటన సందర్బంగా జరిగే "సేవా ప్రకల్పాల" సందర్శనలో భాగంగా బుధవార పేట శివాలయం వద్ద గల విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి సేవా విభాగం సంయుక్త అధ్వర్యంలో జరిగే శ్రీ భవానీ ఉచిత కుట్టు శిక్షన కేంద్రంను సందర్శించారు. అనంతరం ఎంత మంది మాతృమూర్తులు శిక్షణ పొందారు, వారికి ఉపాధి అవకాశాలు మనం ఏమైనా కల్పిస్తున్నామా అని అడిగి తెలుసుకున్నారు. కుట్టు శిక్షణా కేంద్రానికి వచ్చే సభ్యులతో వారికి ఒకసారైనా సత్స ంఘం నిర్వహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి, రాష్ట్ర సంఘటనా కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సేవా కన్వీనర్ డా.రామూర్తి, విభాగ్‌సేవా కన్వీనర్ పి పి గురుమూర్తి, జిల్లా కార్యదర్శి మాళిగి భానుప్రకాష్, జిల్లా మాతృశక్తి కన్వీనర్ జంపాల రాధిక, జిల్లా దుర్గావాహిని కన్వీనర్ ఈపూరి లక్ష్మీ,నగర అధ్యక్షులు టిసి మద్దిలేటి, నగర కార్యదర్శి ఈపూరి నాగరాజు, కుట్టుశిక్షణ కేంద్రం శిక్షకురాలు, రామతులసి, ప్రఖంధ ఉపాధ్యక్షులు బాబురావు, భజరంగ్‌దల్ కన్వీనర్ జేపి సింగ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి
## కావాలంటే వేదావతి ప్రాజెక్టే శరణ్యం



**హొళగుంద,ఆగష్టు 23,ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే వేదావతి ప్రాజెక్టు నిర్మాణమే ఏకైక శరణ్యమని సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి గిడ్డయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రమైన హొళగుందలో స్థానిక ఎల్ఎల్‌సి గెస్ట్‌హౌస్ నందు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలూరులో సెప్టెంబరు 2న ఉదయం 11గంటలకు స్థానిక పాతబస్టాండ్ నందు జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతమని తాగునీటికి సైతం తుంగభద్ర దిగువ కాలువ మీద ఆధారపడి ఇక్కడి ప్రజలు జీవిస్తున్నారన్నారు. వేదావతి ప్రాజెక్టు నిర్మాణానికి నాలుగేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.16కోట్లు ఖర్చుపెట్టి చేతులు దులుపుకుందన్నారు. ప్రాజెక్టు నిరా ్మణంలో భూములు కోల్పోయిన రైతన్నలకు 2013భూసేకరణ చట్టం ప్రకారం మెరుగైన నష్టపరిహారం ఇవ్వాలన్నారు. అలాగే ఆస్పరి మండలాన్ని వేదావతి ప్రాజెక్టు పరిధిలోకి చేర్చి మండల ప్రజలకు తాగు,సాగునీరు ఇవ్వాలనే ఆలోచన పాలకులకు లేకపోవడం చాలా భాదాకరమన్నారు. ఇప్పటికైనా ఆస్పరి మండలాన్ని ప్రాజెక్టు పరిధిలోకి చేర్చి అన్ని గ్రామాలకు సాగు,తాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారెప్ప,సహాయ కార్యదర్శి రంగన్న,ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు శ్రీరంగ,రైతుసంఘం నాయకుడు కృష్ణ,సిపిఐ నాయకులు అసిన్‌భాష తదితరులు పాల్గొన్నారు.

## శుద్ధమైన తాగునీటిని
## అందిస్తాం : సర్పంచ్ పార్వతి



**ఆలూరు రూరల్,ఆగష్టు 23,ప్రభాతవార్త :** ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందిస్తామని సర్పంచ్ పార్వతి,వైకాపా నాయకులు సోములు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మూసానపల్లి గ్రామంలో అండర్‌గ్రౌండ్ ట్యాంక్,మంచినీటి ట్యాంక్‌లను పంచాయతీ కార్మికులతో శుభ్రం చేయించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులకు శుద్ధమైన నీటిని అందించడమే తమ లక్ష్యమన్నారు. అందులో భాగంగానే అండర్‌గ్రౌండ్ ట్యాంక్,మంచినీటి ట్యాంక్‌లను శుభ్రం చేయించడం జరిగిందన్నారు. గ్రామంలో ఏవైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే రాష్ట ్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సహకారంతో గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పలువురు పాల్గొన్నారు.

## రైతులను నట్టేటముంచుతున్న ప్రభుత్వం



**నందికొట్కూరు,ఆగష్టు 23,ప్రభాతవార్త:** రైతుల ప్రభుత్వం అని గొప్పలు చెబుతున్న వైకాపా నాయకులు రైతులను నట్టేముంచుతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపడ్డారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరి జయసూర్య, మాజీ ఎం.పి.పి. వీరం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతు గత ప్రభుత్వం హాయాంలో నారా చంద్రబాబునాయుడు ముందు చూపుతో విధ్యుత్‌ను ఆదా చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పగలే రైతులకు 9 గంటలు విధ్యుత్‌ను ఇవ్వడం జరిగిందన్నారు, ఎలాంటి అవగాహహన లేని నేటి ప్రభుత్వం విధ్యుత్ కోతలు విధిస్తు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదని, ఎంత వరకు విధ్యుత్ ఇవ్వగలరో చెప్పలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని, రైతు ప్రభుత్వం అంటు ముఖ్యమంత్రి గొప్పలు చెప్పడమే తప్ప చేసింది ఏమిలేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు న్యాయవాది జాకీర్ హుస్సేన్, షకీల్ అహ్మద్, పలుచానిమహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ సంస్థల్లార కనీస బాధ్యతను మరవద్దు



**బేతంచెర్ల,ఆగష్టు23,ప్రభాతవార్త:** సహజ వనరులను పరిశ్రమల పేరుతో కాజేస్తూ సంస్థలను స్థాపించేటప్పుడు సామాజిక బాధ్యత కింద ప్రమాణాలు చేయడం తప్ప ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో విఫలమైన ఇతర కార్పొరేట్ సంస్థల మాదిరి ప్రస్తుత ఎకోరన్ కార్పొరేట్ సంస్థ బాధ్యతలు మరవద్దని మండల ప్రజలు కోరుతున్నారు.గత ప్రభుత్వ హాయాంలో ఎన్ఎస్‌డీఎల్ అనే ఆస్ట్రేలియ కంపెనీ భారీ ప్రాజెక్టును మండలంలో ఏర్పాటుచేస్తూ సామాజిక బాధ్యతల కింద గ్రామాలను అత్యంత ఆధునీకరంగా మార్చి జీవన ప్రమాణాలను పెంచుతామని హామీ ఇవ్వడం అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం వృక్షసంపదను పెంచుతామని చెప్పడం జరిగింది.అయితే ఆ సంస్థ ఎత్తిపోయేంతవరకు ఎలాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టలేదు.ఇటీవల విండ్ పవర్ కోసం బేతంచెర్ల,వెల్దుర్తి మండలాల సరిహద్దుల్లో ఓ సంస్థ తమ కార్యకలాపాలను ప్రారంభించి ఏళ్లు గడిచినా పరిసర గ్రామాలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడం శోచనీయమన్నారు.అలాగే మహాసిమెంట్ ప్రతినిధులు సైతం సిమెంట్ ఫ్యాక్టరీకి కావాల్సిన ముడిసరుకు కోసం మండలంలో నాపరాయి ముడిఖనిజాన్ని తరలించుకునేందుకు పబ్లిక్ హియరింగ్‌లో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తామని హామీ ఇచ్చింది తప్పా వాటిని ఏమాత్రం అమలుచేసిన దాఖలాలులేవు.ఇలా మండలంలో ఉన్న సహజసంపదను దోచుకుపోవడం తప ్ప అది కోల్పోతున్న మా భవిష్యత్ తరాలకు ఏ కార్పొరేట్ సంస్థ బాధ్యత వహిస్తుందని ప్రజలు వాపోతున్నారు.ప్రస్తుతం సోలార్,విండ్ పవర్ ప్రాజెక్టులను చేపడుతున్న ఎకోరన్ సంస్థ సామాజిక బాధ్యతతో గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

## చంద్రయాన్-3 విజయంపై సంబరాలు



**ఆదోని,ఆగష్టు 23,ప్రభాతవార్త :** చంద్రమండలం దక్షిణ ధృవంపై చంద్రయాన్-3 ఉపగ్రహం విజయవంతంగా ఇస్రో వారు దింపిన సందర్బంగా పట్టణంలో భారతీయ జనతా పార్టీ నాయకులు బుధవారం సాయంత్రం విజయోత్స వ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా భీమస్ సర్కిల్‌లో మిఠాయిలు పంచి,బాణా సంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్,జిల్లా కార్యదర్శి నాగరాజుగౌడ్,ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు మలేకర్ శ్రీనివాసులు,బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి ఆచారి,పట్టణ ప్రధాన కార్యదర్శి ఉరుకుందగౌడ్,ఉపాధ్యక్షులు దేవేంద్ర,ఎస్‌సి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగార్జున,వెంకటేష్,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## టీబీ రోగులకు పౌష్టికాహారం అందజేత



**ఆదోనిటౌన్, ఆగష్టు23, ప్రభాతవార్త ;** ఆదోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మందులు తీసుకుంటున్న టీబీ రోగులకు పౌష్టికాహారాన్ని అందించారు. ప్రోటీన్‌లు ఎక్కువగా ఉండే ఆహారం ఎంతో అవసరమని, దానిని గుర్తించి ఐఎంఏ, లయన్స్ క్లబ్ వారు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక శ్రీనివాస కళ్యాణమండపంలో బుధవారం దాదాపు రూ.లక్ష విలువైన పౌష్టికాహారం ప్యాకెట్లను టీబీ రోగులకు అందజేశారు. ఇలా ప్రతి రోగికి ఆరు నెలలు ఇటువంటి ఆహారం ఇచ్చేందుకు ముందుకొచ్చారు. ఇవాళ 33 మందికి పౌష్టికాహార పొట్లాలను అందజేశారు. ప్రతినెలా ఇలా ఆరు నెలలు వారికి అందజేస్తారు. పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ ఉషారావు, సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ గోపీనాథ్, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్లు డాక్టర్ కృష్ణమూర్తి, హరీష్, ఆదోని టీబీ ఆఫీసర్ డాక్టర్ షేకున్‌బాను, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రఘురామిరెడ్డి, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ధర్మారెడ్డి, రీజియన్ చైర్మన్ ప్రసాదరావు, కోశాధికారి శంకరమ్మ, ఈసీ మెంబర్లు కేజీ మూర్తి, మల్లికార్జునగౌడ్, టీబీ డిపార్ట్‌మెంట్ నుంచి బాబురాజు, సూపర్‌వైజర్ ఉమాపతి, కో-ఆర్డినేటర్ వీరేష్, స్వరూప్, మనోరంజని, సుబ్బమ్మభాయ్, లలితాభాయ్, ఏఎన్ఎంలు టీబీ స్టాఫ్, కళ్యాణ మండపం మేనేజర్ ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారులకు ఘనంగా సన్మానం



**తుగ్గలి,ఆగష్టు 23,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలిలోని తహశీల్దార్ కార్యాలయం నందు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో విఆర్‌ఓలతో కలిసి 77వ స్వాతంత్ర్య దినోత్స వం సందర్బంగా ఉత్తమ తహశీల్దార్‌గా అవార్డు తీసుకున్న తహశీల్దార్ రవి,జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ఉపాధ్యక్షు లుగా ఎన్నికైన డిప్యూటీ తహశీల్దార్ నిజాము ద్దీన్,అలాగే డివిజన్ రెవెన్యూ సహాయ కార్యదర్శిగా ఎన్నికైన జూనియర్ అసిస్టెంట్ రంగస్వామి,కమిటీ మెంబర్‌గా ఎన్నికైన అటెండర్ నెట్టికంటిలకు శాలువాలు కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్బంగా తహశీల్దార్ రవి మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులు అందరు సక్రమంగా తమ విధులు నిర్వహించి తనకు సహకారం అందించడం వల్లే తనకు ఈ అవార్డు రావడం జరిగిందన్నారు. అలాగే రెవెన్యూ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్ మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండ కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ గాదిలింగప్ప, విఆర్‌ఓలు,విలేజ్ సర్వేయర్లు,విఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## 3వ రోజు మైపర్‌లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్



**కర్నూలు విద్య, ఆగష్టు 23, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలో ఏ క్యాంపు నందు గల మదర్ థెరిసా ఫార్మసీ కళాశాల యందు అనతపురం జేఎన్‌టియు అధ్వర్యంలో ఐదురోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెట్ ప్రోగ్రామ్ మూడవ రోజు విజయవంతంగా జరిగింది. కార్యక్రమంలో మహిళా యూనివర్శిటి ప్రొఫెసర్ ఆర్ నాగరాజు నూతన విద్యా బోధన విధానాల గురించి అధ్యాపకులకు బోధన చేశారు. ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టరు డా.ఆదిమూలపు సతీష్, అకాడమిక్ డైరెక్టరు స్టెల్లా సతీష్, కళాశాల ప్రిన్సిపాల్ డా.రవికుమార్‌రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్, అకాడమిక్ డీన్ రాజ్ కుమార్ వివిధ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

## చంద్రయాన్-3 విజయవంతంపై సంబరాలు



**దేవనకొండ,ఆగష్టు 23,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండ నందు చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతంపై యువకులు గ్రామస్తులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్బంగా బుధవారం స్థానిక బస్టాండ్ నందు జాతీయ పతాకంతో యువకులు ర్యాలీగా వచ్చి బాణసంచా పేలుస్తూ భారత్‌మాతాకి జై..జయహో భారత్..అంటూ పెద్దఎత్తున నినాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్బంగా మాజీ ఎంపిటిసి సభ్యులు నరసరావు,గ్రామ యువకుడు వీరేష్‌లు మాట్లాడుతూ జాబిల్లిపై ఇప్పటివరకు ఏ దేశం దిగని దక్షిణ ధృవంపై విక్రమ్ ల్యాండర్ కాలుమోపి మీసం మెలేసిందన్నారు. అంతరిక్షంలో భారత ప్రతిష్టను చాటి చెప్పిందన్నారు. ఇక నేటి నుండి 14రోజుల పాటు జాబిల్లిపై రోవర్ పరిశధనలు జరుపనుందన్నారు. ప్రపంచ దేశాలకు భారతదేశం కీర్తి ప్రతిష్టను గొప్పగా చాటిచెప్పిందని వారు కొనియాడారు. జాబిల్లిపై ఇస్రో పంపిన వ్యోమనౌక కాలుమోపిన చారిత్రాత్మక క్షణాలు ఉద్విగ్న భరితంగా ఉందన్నారు. ల్యాండింగ్ కోసం ప్రపంచం మొత్తం ఆసక్తిగా ఎదురుచూసిందన్నారు. జూలై 14న శ్రీహరి కోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగించిన ఈ వ్యోమనౌక 40రోజుల సుదీర్ఘ ప్రయాణం తర్వాత నేడు చంద్రుడిని ముద్దాడిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు మధు,చిన్నారెడ్డి,కాశీ,కిరణ్, తరుణ్,సూరి,గోపి,మురళీ,రామాంజి, సుల్తాన్ తదితరులున్నారు.

## చంద్రయాన్-3 విజయంతో సంబరాలు



**మద్దికెర,ఆగష్టు 23,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో జాబిల్లిపై చంద్రయాన్-3 ఉపగ్రహం విజయవంతం కావడంతో ప్రపంచ దేశాల్లో భారత్ తన ప్రతిష్టను చాటింది. చంద్రుని దక్షిణ ధృవంలో మొట్టమొదటిసారి దిగిన ఘనత భారతదేశానికి దక్కడంతో మండలంలోని యువత,ప్రజలు బాణాసంచా పేల్చి,మిఠాయిలు పంచుకోవడం జరిగింది. మండలంలోని ప్రజలందరు టెలివిజన్లకు అతుక్కుపోయి చంద్రయాన్-3ని వీక్షించడం జరిగింది. స్వదేశీ పరికరాలతో భారత శాస్త్రవేత్తల సత్తా ఏమిటో ప్రపంచానికి తెలిసేలా చేశారు. విక్రమ్ ల్యాండర్ చంద్రునిపై కాలుమోపడంతో ప్రజలందరు సంబరాలు చేసుకున్నారు.

## రాజగోపురం మొదటి అంతస్థులకు స్లాబ్ పనులు పూర్తి



**గడివేముల, ఆగష్టు23, ప్రభాతవార్త ;** మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపంలోని శ్రీ దుర్గా భోగేశ్వర ఆలయ ఆవరణలో మూడంతస్థుల రాజగోపుర నిర్మాణంలో భాగంగా బుధవారంనాడు రాజగోపుర మొదటి అంతస్థు నిర్మాణానికి స్లాబ్ వేశారు. ఆలయ ఈవో చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ సునీల్‌కుమార్‌రెడ్డిల చేతుల మీదుగా ఆలయ ప్రధాన అర్చకులు శ్యామ్‌సుందర్‌శర్మ, గిరిధర్‌శర్మలు పూజలు నిర్వహించి రాజగోపుర స్లాబ్ నిర్మాణ పనులను మొదలుపెట్టారు. దాదాపు రూ.71 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న మూడంతస్థుల రాజగోపురం త్వరలో పూర్తి చేస్తామని ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, సిబ్బంది రమణ పాల్గొన్నారు.

## జ్వాలవీరభద్రస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగష్టు23,ప్రభాతవార్త :** లోకకల్యాణం కోసం దేవస్థానం బుదువారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి(జ్వాలవీరభద్రస్వా మివారికి)విశేష పూజలు నిర్వహించడం జరిగింది.ఆలయ ప్రాంగణంలోని మల్లికార్జుస్వామివారికి ఆలయానికి ఉత్తర భాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శన మిస్తాడు.శిల్పాశాస్త్ర పరిబాషలో ఈ స్వామికి అఘోరవీ రభద్రమూర్తి అని పేరు కూడా ఉంది.కాగా ప్రతి బుదువా రం ప్రదోషకాలంలో విశేష అబిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది.కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజను నిర్వహించబడింది.తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ,ఫలు రకాల ఫలోదాకాలతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతోనూ విశేష అభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపకార వేతనాలు



**కౌతాళం, ఆగష్టు23, ప్రభాతవార్త ;** పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండలంలోని కౌతాళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బయోస్టాడ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ సీనియర్ ఏరియా సేల్స్ మేనేజర్ టి.వేణుగోపాల్‌రెడ్డి ఉపకార వేతనాలు అందజేశారు. బుధవారం పాఠశాలలో పది మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 2500 చొప్పున పాఠశాల హెచ్ఎం ఇమ్మానుయేల్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంపెనీకి వచ్చిన లాభాల్లో కొంత భాగాన్ని తమ రైతు కుటుంబాల అభివృద్ధికి వినియోగించాలనే ఉద్దేశ్యంతో దేశంలోని విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నామన్నారు. స్థానిక డీలర్ తిరుమల ఎంటర్ ప్రైజెస్ అధిపతి దినేష్‌రెడ్డి, కంపెనీ సేల్స్ ఆఫీసర్ బి.రఘు, పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర్, కళ్యాణ్‌కుమార్, భీమారెడ్డి, రైతు సోదరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాలను తనిఖీ



**గోనెగండ్ల ఆగష్టు 23 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దనేలటూరులోని సచివాలయం1, 2,అలువాల గ్రామంలో రైతు భరోసా కేంద్రాలను బుదవారం ఎమ్మిగనూరు ఏడీఏ మహమ్మద్ ఖాద్రి,గోనెగండ్ల వ్యవసాయ శాఖ అధికారిని హేమలత తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 15లోపల అన్ని పంటలు ఈ క్రాప్ బుకింగ్ కావాలని తెలిపారు. ఈ క్రాప్ బుకింగ్ చేసుకున్న రైతులకు పంట నష్ట పరిహారం మరియు సున్నా వడ్డీ వంటి పథకాలు వర్తిస్తాయని తెలిపారు. **రైతులకు హెచ్ కైరవాడిలో అవగాహనా సదస్సు-:** మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ అవగాహన సదస్సుకు జిల్లా వనరుల కేంద్రం ఏవోలు మాధురి,హేమలత,బిటం స్వప్న పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మట్లాడుతూ రాబోయే రోజుల్లో రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని వారు తెలిపారు. గోనెగండ్ల వ్యవసాయశాఖ అధికారిని శ్రీమతి హేమలత,హెచ్ కైరవాడి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గోరుకల్లు రిజర్వాయర్‌పై
## ప్రభుత్వం సాంకేతిక నివేదికను విడుదల చేయాలి



**నంద్యాల టెక్కె, ఆగష్టు 23, ప్రభాతవార్త:** గోరుకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణ, నిర్వహణపై ప్రభుత్వం వెంటనే సాంకేతిక నివేదికను విడుదల చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి(ఆర్ఎస్ఎస్ఎస్) అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి డిమాండ్ చేశారు. నంద్యాల పట్టణంలోని ఆర్ఎస్ఎస్ఎస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ గోరుకల్లు రిజర్వాయర్ భద్రతపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని 265.6 మీటర్ల రివిట్మెంట్‌తో కూడిన బండ్ నిర్మాణ చేపట్టాల్సి ఉండగా ఇంతవరకు 261మీటర్ల బండ్ నిర్మాణం చేపట్టారని అన్నారు. రిజర్వాయర్ పనులు పూర్తి చేయకుండానే భద్రతను పట్టించుకోకుండా 10.82 టీఎంసీల నీటిని 257.84మీటర్ల ఎత్తులో గతేడాది డిసెంబరులో నిల్వ ఉంచారని రిజర్వాయర్ బండ్ నిర్మాణం పూర్తి చేయకుండా, అలల తాకిడిని పరిగణనలోకి తీసుకోకుండా నీటిని నిల్వ చేయడం జరిగిందన్నారు. దీంతో రిజర్వాయర్ బండ్ 60మీటర్ల మేర 250మీటర్ల నుండి 240మీటర్లకు రివిట్మెంట్ జారడంతో రిజర్వాయర్ భవిష్యత్తుపై రాయలసీమ ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ప్రాజెక్టు శాశ్వతరక్షణకు అవసరమైన సాంకేతిక నిర్మాణాలు చేపట్టకుండానే కేవలం రాజకీయ ప్రచారం కోసం స్థాయికి మించి నీటిని రిజర్వాయర్‌లో నింపడం వల్ల గోరుకల్లు రిజర్వాయర్ శాశ్వతంగా భూస్థాపితం అయ్యే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. పాలకుల చర్యలతో రాయలసీమ ప్రజలు ముఖ్యంగా నంద్యాల ప్రాంత ప్రజానీకం తమ ప్రాణ, ఆస్తి, ఉపాధి భద్రతకు ప్రమాదం పొంచి ఉందని భావిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమగ్ర సాంకేతిక నివేదికను విడుదల చేసి నిపుణులు సూచించిన మేరకు ప్రాజెక్టుకు మరమ్మత్తులు చేపట్టి పూర్తిస్థాయిలో రిజర్వాయర్ బండ్‌ను నిర్మించాలని కోరారు. సమితి ఉపాధ్యక్షులు యేరువ రామచంద్రారెడ్డి, పట్నం రాముడు, భాస్కర్‌రెడ్డి, షణ్ముఖరావు, రాఘవేంద్ర గౌడ్, కొమ్మా శ్రీహరి, నిట్టూరు సుధాకర్‌రావు, పాల్గొన్నారు.

## 'నేడు మండల సర్వసభ్య సమావేశం ..'

**కొలిమిగుండ్ల, ఆగష్టు 23, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన కొలిమిగుండ్లలోని ఎంపిడిఓ కార్యాలయంలో నేడు గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ప్రసాదరెడ్డి బుధవారం వెల్లడించారు. ఎంపిపి నాగవేణి అధ్యతన జరిగే ఈసమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల ఎంపిటిసిలు, గ్రామ సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు తప్పక హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు. మండలంలోని అయా శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు తమ తమ ప్రగతి నివేదికలతో తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపిడిఓ వెల్లడించారు.

## కొలనుభారతి ఆలయముఖద్వార
## నిర్మాణానికి శాప్ చైర్మన్ విరాళం



**కొత్తపల్లి,ఆగష్టు23,ప్రభాతవార్త ;** నల్లమల్లలో వెలసిన కొల నుభారతి క్షేత్రానికి వెళ్లేదారిలో శివపురం గ్రామంలో కొలనుభారతి ఆలయముఖద్వార నిర్మాణం కొరకు శ్రీకొలనుభారతిదేవి సేవసమితి సభ్యులు విరాళం అడుగారు. అందుకు ఏపీ శాప్ చైర్మన్ బైరెడ్డిసిద్ధార్థరెడ్డి రూ.50 వేలు విరాళం అందజేశారు.ఈ మేరకు బుధవారం శివపురం గ్రామంలో ఆయన తరుపున శివపురం వైకాపా నాయకులు మండల కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ గౌస్ ,ఎంపీటీసీ శివన్న,ఇరిగెషన్ చైర్మన్ మహబూబ్ భాషా,మాజి సర్పంచులు శ్రీనివాసులుయాదవ్ మరియు తలారి రామకృష్ణుడు,ఏర్రం వెంకటయ్యాయాదవ్ బోయ వెంకటనాయుడు ఆధ్వర్యంలో కమిటి సభ్యులు శివన్నగౌడు,ప్రసాద్ యాదవ్,ఎల్లనాయుడు,లోకేష్ గౌడు,నాగేశ్వరగౌడు, అరుణ్ కుమార్ గౌడు మరియు పవన్ కుమార్ యాదవ్ లకు అందజేశారు.

## డిప్లొమో ఇన్ పారా మెడికల్ కోర్సులకు
## మొదటి విడత కౌన్సిలింగ్

**కర్నూలు అర్బన్, ఆగష్టు 23, ప్రభాతవార్త:** కర్నూలు వైద్యకళాశాల నందు కర్నూలు డిప్లొమో ఇన్ పారా మెడికల్ కోర్సులకు 2023-24 సంవత ్సరానికి మొదటి విడత కౌన్సిలింగ్ 26-08-2023 తేది ఉదయం 10 గంటలకు కర్నూలు మెడికల్ కళాశాలలో ఉన్న న్యూ అడిటోరియం నందు కౌన్సిల్ జరుగుతు న్నట్లుగా కర్నూలు మెడికల్ కళాశాల కర్నూలు ప్రిన్సిపాల్ డా.పి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. కావునా అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు హాజరుకావాల్సిందిగా కోరారు.

## ఆరాధనోత్సవాలకు పలువురికి ఆహ్వానం



**మంత్రాలయం, ఆగస్టు 23,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో ఈనెల 29వ తారీఖు నుండి ప్రారంభం కానున్న 352వ సప్త రాత్రోత్సవాలకు శ్రీమఠం అధికారులు బుధవారం పలువురికి ఆహ్వానం అందించారు. ఇందులో భాగంగా విజయవాడ సెంట్రల్ ఎంఎల్ఏ మల్లాది విష్ణు అదేవిధంగా రాష్ట్ర ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ పోసాని కృష్ణమురళికి శ్రీమఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి ఆహ్వాన పత్రికలను అందించి ఆహ్వానించారు. వీరు తప్పకుండా ఆరాధనోత్సవాలకు హాజరవుతామని చెప్పినట్లు అధికారులు తెలిపారు.

## పగిడ్యాల సచివాలయం -1లో గడప గడపకు మన ప్రభుత్వం



**పగిడ్యాల, ఆగస్టు 23,ప్రభాతవార్త :** పగిడ్యాల గ్రామసచివాలయం -1,2 లో గడప గడపంకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బుధవారం మధ్యాహ్నం ఎంఎల్ఏ తొగురు అర్థర్ పాల్గొన్నారు. సచివాలయం పరిధిలోని వీదుల్లో పర్యటించిన ఎంఎల్ఏ ప్రజలు ఏమైన సమస్యలను తమదృష్టికి తెస్తే పరిష్కస్తామనీ అనాన్నరు. మొదట బీరవోలుబ్రిడ్జివద్ద వెలసిన శ్రీభీమలింగేశ్వరస్వామికి ఎంఎల్ఏ ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా బీరవోలు గ్రామస్తులు గ్రామంలో సిసిరోడ్లు వేయించాలనీ ఎంఎల్ఏను కోరారు. అదేవిధంగా బరకవీధిలోకూడాను కాలనీవాసులు సిసిరోడ్డువేయాలనీ కోరారు. స్పందించిన అయన ప్రపోజల్ తయారు చేయాలనీపిఆర్ఏఈ వెంకటేశ్వర్లును అదేశించారు. ఇటీవలగ్రూపు -1పరీక్షా ఫలితాల్లో పగిడ్యాల గ్రామనివాసి వి.బాలగోవిందు రాష్ట్ర ఆడిటర్ సర్వీస్‌లో అసిస్టెంట్ ఆడిటర్ ఆఫీసర్‌గా ఎంపికైన విషయం ఎంఎల్ఏ దృష్టికితేవడంతో బాలగోవిందును అభినందించి దుశ్శాలువాతో సన్మానం చేసి ఉన్నత స్థాయికి రావాలనీ ఆశీర్వదించారు. సన్మానంచేసిన ఎంఎల్ఏకు బాలగోవిందు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డిగారి రమాదేవి, ఎంపిడిఓ బివి.రమణ, ఎంఈఓ సుభాన్, పిఆర్ఏఈ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూ ఏఈ శివకుమార్, మండల వ్యవసాయ అధికారి జ్యోతికుమార్, కేసీ కెనాల్ ఏఈ నరేష్, ఎపిఓ మద్దిలేటి, ఎపిఎం శ్రీనివాసులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ శేషమ్మ, మండల విస్తరణాధికారి బిఎల్ నాగేంద్రయ్య, డిప్యూటీ తహశీల్దార్ మురళీమోహన్, ట్రాన్స్‌కో ఎఈ క్రాంతి కుమార్, పంచాయతీకార్యదర్శి ఉపేంద్రారెడ్డి, విఆర్ఓ నాగన్న, నంద్యాల జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు సగినేల వెంకటరమణ, వైకాపా నాయకులు చిట్టిరెడ్డి, విక్టర్, రాజు, జయభారత్‌రెడ్డి, జయరామిరెడ్డి, భూషిగౌడు, సాయివిజయ, శ్రీనాథ్‌రెడ్డి, బలిజ వెంకటేశ్వ ర్లు, మాజీ జెడ్పీటిసి చిమ్మె బిచ్చన్న, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రయాన్-3 విజయవంతంపై బీజేపీ నాయకుల సంబరాలు



**ఆదోనిటౌన్, ఆగస్టు23, ప్రభాతవార్త ;** ఇస్రో చంద్ర మండలం దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 ఉపగ్రహం విజయవంతంగా ల్యాండ్ కావడం పట్ల ఆదోని పట్టణంలోని బీజేపీ నాయకులు విజయోత్సవ సంబరాలు చేపట్టారు. బుధవారం సాయంత్రం భీమాస్ సర్కిల్‌లో మిఠాయిలు పంచి బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్, జిల్లా కార్యదర్శి నాగరాజుగౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు మలేకర్ శ్రీనివాసులు, బీజేవైఎం రాష్ట్రం కార్యదర్శి ఆచారి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉరుకుందగౌడ్, ఉపాధ్యక్షులు దేవేంద్ర, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నాగార్జున, వెంకటేష్, బాలాజీ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే బివి పరామర్శ



**నందవరం, ఆగస్టు 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గురజాల గ్రామంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కురువ బీరప్ప కుటుంబాని న్ని ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. బుధవారం గ్రామంలోని కౌలు రైతు ఇంటికి వెళ్లి బీరప్ప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన కటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు. వారి కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని గొప్పలు చెప్పుకోవడమే తప్పా రైతులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించడం లేదన్నారు. గ్రామాల్లో రైతు భరోసాలు ఉన్నా వాటి వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే రూ.15 లక్షలు ఆర్థికసాయం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో గురజాల గ్రామ తెలుగుదేశం నాయకుడు శివారెడ్డి, జోహారాపురం గజేందర్‌రెడ్డి, చిన్నకొత్తలి బ్రహ్మానందరెడ్డి, నాగులదిన్నె డాక్టర్ ఈరన్న, రాయచోటి రామకృష్ణారెడ్డి, సోమలగూడూరు శ్రీనివాసరెడ్డి, మిట్ట సోమాపురం వీరేష్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోటి మునులకు మేటిమునులు శ్రీ చింతలాముని నల్లారెడ్డి

:- గురుశిష్యుల బంధానికి ప్రతీక దశమి ఉత్సవాలు

:- ఆగస్టు 26 నుండి దశమి ఉత్సవాలు ప్రారంభం







**ఆస్పరి, ఆగస్టు 23,ప్రభాతవార్త :** కోటి మునులకు..నేటి మునులుగా..విరజిల్లుతున్న శ్రీ చింతలముని, నల్లారెడ్డి స్వాముల వారు. అయితే ప్రతిఏడాది శ్రావణమాసంలో కొలిచేవారికి కొంగు బంగారంగా శ్రీ చింతలముని, నల్లారెడ్డి స్వాములు వెలుగొందుతున్నారు. ఆస్పరి మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో శ్రీ చింతలముని, నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాలు గురుశిష్యుల బంధానికి ప్రతీకగా జరుపుకుంటారు. ఆగస్టు 26 నుండి 28వ తేదీ వరకు జరిగే ఈ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ పి పార్వతి, సర్పంచ్ శకరమ్మ, ఎంపిటిసి సభ్యులు నరసన్న, సీతారామిరెడ్డిలు తెలిపారు. ఈ మూడురోజుల పాటు జరిగే ఉత్సవాలకు స్వామి వారి ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించనున్నారు. 26న శనివారం ఉదయం చింతలముని, నల్లారెడ్డి స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గురుశిష్యులైన చింతలాముని, నల్లారెడ్డి స్వాములను ప్రత్యేక పుష్పాలతో అలంకరిస్తారు. రాత్రి ఆలయ ధర్మకర్త పార్వతి ఇంటి నుండి స్వామి వారి ఆభరణాలను మేళతాళాలతో, భాజాభజంత్రీలతో ఆలయానికి తీసుకువచ్చి చింతలముని స్వామి అశ్వాన్ని ఆభరనాలతో ప్రత్యేకంగా అలంకరిస్తారు. 27న ఆదివారం తెల్లవారుజామున ప్రత్యేక పూజలతో పాటు పంచామృతాభిషేకాలను ఆలయ పురోహితులు నిర్వహిస్తారు. ఆలయం నుండి స్వామి వారి అశ్వవాహనాన్ని, పల్లకిని గ్రామపుర వీధుల గుండా ఊరేగిస్తూ నల్లారెడ్డిస్వామి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం తిరుగు ఊరేగింపులో స్వామి వారి అశ్వానికి భక్తులు పండ్లు, మిఠాయిలు తినిపిస్తారు. ఆ మిఠాయిలను తింటే భక్తులు కోర్కెలు తీరుతాయని ప్రగాఢ నమ్మకం. 28న సోమవారం చింతలముని, నల్లారెడ్డి ఆలయాల్లో స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. చివరి రోజున ప్రతిసంవత్సరం లాగే రాక్షకులకు పశువులను బలిదానం సమర్పిస్తారు.

**స్వామి వారి జీవిత చరిత్ర :-** మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల తాలుక మునిచక్రవర్తి పల్లెలో మాల కేశవదాసు, తోట లక్ష్మిదేవి దంపతులకు సప్తరుషుల వరప్రసాదంగా చింతలముని స్వామి జన్మించారు. అక్కడతిమ్మప్పస్వామి...గ్రామస్థులతో ప్రజలారా పడమర దిశలో చింతచెట్టు కింద జన్మించిన బాలుడిని తిమ్మప్ప రథోత్సవంపై పండబెట్టి రథోత్సవాన్ని నిర్వహించమని అక్కడ స్థల పురాణం చెబుతోంది. ప్రజలు ఆయన చెప్పినట్లు చేశారు. రుషుల ఆజ్ఞ మేరకు మునిస్వామి తన 12వ ఏట స్వగ్రామం మందకల్లు వదిలి ఆస్పరి మండల పరిధిలోని తంగరడోన మాజారా గ్రామమైన తురువగల్లు గ్రామంలో అచ్చమ్మ, పెద్దఓబుల్‌రెడ్డి ఇంట్లో దాదాపు 12సం॥లు పశువుల కాపరిగా పనిచేశారు. ఆ దంపతులు మునిస్వామిని సాక్ష్యాత్తు దైవ స్వరూపుడు అని గ్రహించారు. వారి కుమారుడు నల్లారెడ్డి మునిస్వామి వెంట వెళ్లిపోయాడు. ఇలా గురుశిష్యులు గోనెగండ్ల, కలపర్తి, దొడగొండ, తొగలగల్లు, ఆదోని, దొడ్డనగేరి తదితర ప్రాంతాల్లో భక్తులకు మహిమలు చూపారు. చివరికి తంగరడోన గ్రామంలో జీవ సమాధి అయ్యి భక్తుల నీరాజనాలను అందుకుంటున్నారు. అప్పటి నుండి ఈ గురుశిష్యుల దశమి ఉత్సవాలు ప్రతి ఏటా ఘనంగా జరుపుకుంటారు. మూడురోజుల పాటు జరిగే దశమి ఉత్సవాల్లో బాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ ఆస్పరి ఎస్ఐ వరప్రసాద్ ఆద్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆదోని ఆర్టీసి డిపో నుండి బస్సులు నడుపుతారు.

# గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల చెంతకే పాలన

- పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు
- గ్రామసచివాలయాలను ప్రారంభించిన మంత్రి గుమ్మనూరు



**దేవనకొండ, ఆగస్టు 23,ప్రభాతవార్త :** పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తూ గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల చెంతకే పాలన అందిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. బుధవారం మండలంలోని తెర్నేకల్ గ్రామంలో గడప గడపకు మన వైసిపి ప్రభుత్వం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మంత్రి జయరాంతో పాటు ముఖ్యఅతిథులుగా రాష్ట్ర వైసిపి కార్యదర్శి శ్రీశైలం నియోజకవర్గం అబ్జర్వర్ సురేంద్రరెడ్డి హాజరయ్యారు. ముందుగా రూ.80లక్షలతో నిర్మించిన నూతన సచివాలయం-1,2భవనాలను ప్రారంభించారు. పొట్లపాడు గ్రామ రైతులకు శాశ్వత భూహక్కు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నాలుగేళ్ల పాలనలో తెర్నేకల్ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో రూ.23.75లక్షల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. తెల్లవంక వాగు డ్రైనేజీ నిర్మాణానికి రూ.30లక్షలు, గ్రామంలో తాగునీటి సమస్య నివారణకు రూ.15లక్షలు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. వైసిపి ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో సంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టి పాలన ముందుకు తీసుకెళుతున్నట్లు పేర్కొన్నారు. నాడు-నేడు పనుల ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి తగ్గట్టుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిట పాలన అందించడం జరిగిందని గ్రామ సచివాలయ అధికారులు సేవాభావంతో పనిచేసి ప్రజల సమస్యలను తీర్చాలన్నారు. దేవనకొండ మండలానికి మరో 25వేల ఎకరాలకు శాశ్వత సాగునీరు పరిష్కరించేందుకు సంబంధించిన ఆధునీకరణ పనులు టెండరు దశలో ఉన్నాయన్నారు. మాజీ సిఎం చంద్రబాబు 14ఏళ్లుగా ముఖ్యమంత్రిగా ఉండి ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. సిఎం జగన్ నాలుగేళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధి చేసి రాష్ట్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఎంపిడిఓ గౌరీదేవి, తహశీల్దార్ వెంకటేష్ నాయక్, వ్యవసాయాధికారి సురేష్‌బాబు, ఎంఈఓ తిమ్మారెడ్డి, మంత్రి సోదరులు నారాయణస్వామి, శ్రీనివాసులు, జడ్‌పిటిసి కిట్టు, మండల ఎంపిపి లక్ష్మీదేవి, ఆమె భర్త లుముంబా, వైకాపా మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, సర్పంచ్ అరుణ్‌కుమార్, పొట్లపాడు సర్పంచ్ సోమశేఖర్‌రెడ్డి, ఎంపిటిసి నామాల శ్రీనివాసులు, ఉప సర్పంచ్ భర్త బెల్ ఈరన్న, వైసిపి నాయకులు దివాకర్‌నాయుడు, మోహన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, హంపి రెడ్డి, నారాయణరెడ్డి, రాఘవేంద్ర, చాప వీరన్న, రామచంద్ర, నరసింహయ్యస్వామి, మినిగ కృష్ణ, కరివేముల వీరేష్, పులినరేష్, నాగన్న, ఏసేపు తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

- పిక్కిలపల్లితండా వద్ద శిలాఫలకం
- గ్రీన్‌కో ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు శ్రీకారం
- 2300 మందికి ఉపాధి కల్పన



**అవుకు, ఆగస్టు23,ప్రభాతవార్త:** అవుకు మండలంలోని పిక్కిలపల్లితండా గ్రామ శివార్లలో గ్రీన్ కో ఆధ్వర్యంలో రూ.10,350కోట్లతో నూతనంగా ఏర్పాటు చేయనున్న 2300మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని వర్చువల్ పద్దతిలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్‌గా మాట్లాడుతూ సోలార్, పవన్, హైడ్రోపవర్ ప్లాంట్ల వల్ల మన రాష్ట్రంలో మెరుగైన విద్యుత్‌ను ప్రజలకు అందించడమే కాకుండా రైతులకు సంబంధించి 9 గంటల విద్యుత్‌ను కూడా అందించడానికి అన్ని విధాలా ఈ పవర్ ప్లాంట్లు ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ విద్యుత్ ప్లాంట్ వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఎంతో దోహదపడుతుందని మరియు రాష్ట్ర జీఎస్టీ వసూళ్ల కూడా పెరగడం జరుగుతుందని తెలియజేశారు. పిక్కిలపల్లితండా మరియు జునుంతల గ్రామ పరిసర ప్రాంతాల్లో రూ.10,350కోట్లతో 2300మెగావాట్ల ప్లాంట్‌ను గ్రీన్‌కో వారు ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం జరిగిందని ఈ సోలార్ ప్లాంట్ల వల్ల 2300 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావడం జరుగుతుందని చదువుకున్న యువతకు ఇలాంటి ఇండస్ట్రీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. వైఎస్సార్ ప్రభుత్వం ప్రభుత్వ సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి మరియు ఇండస్ట్రీలను ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని తెలియజేశారు. అందులో భాగంగానే బుధవారం నంద్యాల జిల్లాలో పవన విద్యుత్ మరియు సోలార్ విద్యుత్ ప్లాంట్లకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, అవుకు మండల ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చల్లా సూర్యప్రకాష్‌రెడ్డి, చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి, అవుకు మండల జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి, చల్లా ప్రభాకర్‌రెడ్డి, డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, డోన్ ఆర్డీవో వెంకటరెడ్డి, గ్రీన్ కో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ నాయుడు మరియు ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

; ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



**గడివేముల, ఆగస్టు23, ప్రభాతవార్త ;** పేదల సంక్షేమానికి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మండలకేంద్రమైన గడివేములోని ఎమ్మార్వో కార్యాలయ ఆవరణలో నవరత్నాలు-పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా అర్హులైన పేదలకు పాణ్యం ఎమ్మెల్యే చేతులమీదుగా ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం పండగ వాతావరణంలో కొనసాగింది. ఈ సందర్భంగా అభిమానులు భారీగా బాణసంచా పేల్చి, ఎమ్మెల్యేను వైసీపీ రంగులతో కూడినగజమాలతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం 271 మంది లబ్ధిదారులకు ఇంటి ప్లాటను పంపిణీ చేశారు. ఇంకా దాదాపు అర్హులైన 150 మందికి త్వరలోనే ఇంటి పట్టాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటి పట్టాలు పొందిన లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకొని కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే సోమాపురం వద్ద 220 కేవీ పవర్ స్టేషన్ నిర్మాణానికి గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గడివేముల సవాఆలయం-2 పరిధిలోని ప్రతి గడపకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం దిశగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, జెడ్పీటీసీ సభ్యులు ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, సర్పంచ్ రవణమ్మ, ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప, ఎంపీటీసీ మహేశ్వర్‌రెడ్డి, వైస్ సర్పంచ్ బాలచిన్ని, సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, వైసీపీ నాయకులు నాగేశ్వరరెడ్డి, కొరటమద్ది కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీలో బట్టబయలైన అవకతవకలు



**బేతంచెర్ల, ఆగస్టు23,ప్రభాతవార్త:** మండలంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా ఏప్రిల్ 2022 నుండి మార్చి 2023 వరకు జరిగిన ఉపాధి హామీ పనుల్లో చోటుచేసుకున్న అవకతవకలు సామాజిక తనిఖీలో బట్టబయలయ్యాయి. మండలంలో జరిగిన ఉపాధిహామీ పనుల పై ఈనెల 12 నుండి 22 వరకు సామాజిక తనిఖీల బృందాలు వెలికితీసిన లోపాల పై బుధవారం స్థానిక ఎంపిడివో కార్యాలయ ఆవరణంలో బహిరంగ సభ జరిగింది. ఈ కార్యక్రమం డ్వామా పీడీ రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. సామాజిక తనిఖీ బృందం ఎస్ఆర్‌పీ నీలకంఠ, సీఆర్పీలు ఆయా తనిఖీల్లో గుర్తించిన అవకతవకలకు సంబంధించిన నివేదికలను చదివి వినిపించడం జరిగింది. ఉపాధి హామీ పథకం కింద 687 పనులకు గాను రూ.6.88కోట్లు, పంచాయతీరాజ్ పనుల కింద 34 పనులకుగాను రూ.3.16కోట్లు, ఆర్‌డబ్ల్యూఎస్ పనుల కింద 1 పనికిగాను రూ.42లక్షలు మొత్తంగా రూ.10.29కోట్లు ఖర్చు చేసినట్లు నివేదించారు. ఇందులో కూలీల కోసం వినియోగించే మస్టర్లను కొట్టివేతలతో హాజరైన వారికి సంతకాలు లేకుండా పేమెంట్ చేసినట్లు గుర్తించామని అందుకుగాను రూ.41,090 రికవరీ చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. అలాగే 7 రిజిస్టర్లు, జాబ్ కార్డుల నందు వివరాలను సక్రమంగా నమోదుచేయని ఎఫ్‌ఏలకు రూ.8,500ల జరిమానా విధించారు. పూడికతీత పనుల యందు, ఇతర పనుల యందు కొలతలు సక్రమంగా లేవని వాటిని పూర్తి చేయాలని అట్టి పనుల విలువ రూ.4,38,877లు ఉందని అధికారులకు నివేదించారు. వీటన్నింటిని సరైన రీతిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంపిడివో వెంగన్న, ఏపీడీలు సలీమ్‌బాషా, బాలోజినాయక్, శ్రీవిద్య, ఏవో దస్తగిరిబాబు, సీడీసీఎల్ఆర్‌సీ ఏసుదాసు, గంగాధర్, ఏపీవో శేషన్న, పీఏలు, ఎఫ్‌ఏలు, సర్పంచ్‌లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంపిటిసిలు, ప్రజలు పాల్గొన్నారు.

## చంద్రబాబును రాష్ట్రం నుండి తరిమికొట్టాలి..




**ఎమ్మిగనూరు క్రైం, ఆగష్టు 23 ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును రాష్ట్రం నుండి తరిమికొట్టాలని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మద్దూర్ సుభాష్ చంద్రబోస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని సోమప్ప హాలు నందు బడుగు, బలహీన వర్గాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సామాజిక న్యాయం జగనన్నతోనే సాధ్యం అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మద్దూర్ సుభాష్ చంద్రబోస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల రాజకీయ, సామాజిక, ఆర్థిక భవిష్యత్తు కోసం వచ్చే ఎన్నికల్లో బిసి, ఎస్‌సి, ఎస్‌టి మైనార్టీలంతా ఐక్యమై వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్ళి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. వైసిపి ప్రభుత్వంతో బడుగు వర్గాలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందన్నారు. ఏదో ఒక విధంగా ప్రజలను మభ్యపెట్టి ఓట్లు పొందాలన్న ఉద్దేశ్యంతో ఎన్నెన్నో ఉచిత హామీలు ప్రకటిస్తున్న చంద్రబాబు నాయుడు హామీలను ప్రజలెవ్వరూ నమ్మరని తెలిపారు. గతంలో 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు ఎంతవరకు హామీలను నెరవేర్చాడో ప్రజలందరికీ తెలుసు అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నికల హామీలన్నింటిని నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాలు గెలవడమే ఏకైక లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, వివిధ గ్రామల నుండి వందలాది మంది నాయకులు పాల్గొన్నారు.

## ఈబాలికను అదుకోరా....

-ఒంటరి బాలికకు దిక్కెవ్వరు....ఐసిడిఎస్ అధికారులు ఉన్నారా? లేరా?



**నంద్యాల హాస్పటల్, ఆగష్టు 23, ప్రభాతవార్త:** ఈబాలిక ఏవరో ఎక్కడి నుంచి వచ్చిందో ఏవరికి తెలియదు. నంద్యాల పట్టణంలో రైల్వేస్టేషన్, చర్చికాంపౌండ్, మిషన్‌కాంపౌండ్ ఏరియాల్లో పిచ్చిగా తిరుగుతూ ఏది ఇస్తే అది తింటూ తిరుగుతుంది. తెలుగు ధారళంగా మాట్లాడుతుంది. కానీ ఊరు పేరు చెప్పలేని పరిస్థితి పలుహాటల్స్ దగ్గర భిక్షాటన చేసుకుంటూ పెద్దచర్చి పరిసర ప్రాంతాల్లో ఒంటరిగా తిరుగుతుంది. ఈ అమ్మాయిని అకతాయిలు చుశారంటే పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉంది ఐసిడిఎస్ బాలల సంక్షేమ అదికారులు పట్టణంలో ఉన్నారా, లేరా అన్న రీతిలో వ్యవహారిస్తున్నారు. కనీసం వారి దృష్టికి వచ్చినప్పటికి ఈ అమ్మాయిని రక్షించాలని ప్రజలు కోరుతున్నారు. ఏమైనా ప్రమాద సంఘటనలు జరగకముందు ఐసిడిఎస్ బాలల సంక్షేమ అధికారులు ఈ బాలికను రక్షించి క్షేమంగా హోమ్‌లో చేర్చడానికి కృషిచేయాలని కోరుతున్నారు.

## ఈశ్వరుడికి వెండి నాగాభరణం లింగావిష్కరణ..

:-భక్తి శ్రద్దలతో కుర్ని కుటుంబం వెండి నాగాభరణం కానుక..



**కోసిగి, ఆగస్టు 23, ప్రభాతవార్త :** కోసిగిలోని కుర్ని కుటుంబం తన ఇంటి ఇలవేల్పు అయిన శ్రీ ఈశ్వరుడికి అలంకార ప్రాయమైన నాగాభరణాన్ని భక్తి శ్రద్దలతో కానుకగా అందించారు.. కోసిగిలో ఉంటున్న గిరిజా ఎరువుల దుకాణం యజమాని కుర్ని పరమేష్, గాయత్రి దంపతుల కుటుంబం ఈశ్వర దేవా యంలో కొలువైన లింగానికి(ఈశ్వరుడి ప్రతిరూపం) కేజిన్నర నాగాభరణాన్ని లింగావిష్కరణ చేయడం జరిగింది..కాగా మండల తెదేపా నాయకులు దివంగత కుర్ని బుడ్డప్ప కుమారుడైన కుర్ని పరమేష్ ఈశ్వర దేవాలయానికి ధర్మకర్తగా వ్యవహారిస్తూనే ఆలయ కమిటీ చైర్మన్‌గా ఉంటున్నాడు..ఈశ్వరుడి కృపా కటాక్షంతో తన కుటుంబం సుఖసంతోషాలతో ఉంటున్నామని పరమేష్ తెలిపారు.. అయితే ముందుగా కుర్ని దంపతుల ఇంటిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వంతంగా చేయించిన నాగాభరణాన్ని మోసుకుంటూ మేళతాళాల మధ్య పురువీధుల్లో ఊరేగిస్తూ ఈశ్వర దేవాలయంలో వేద పండితుల మధ్య లింగావిష్కరణ చేసారు..ఎప్పటి నుండో తన ఇంటి ఇలవేల్పు అయిన ఈశ్వరుడికి భారీగా నాగాభరణం చేయించాలని మొక్కుకున్నట్లు ఇందులో భాగంగా రూ.లక్షన్నర విలువ గలిగిన నాగాభరణంను ఈశ్వరుడికి అంకితం చేయడం జరిగిందని కుర్ని పరమేష్ తెలిపారు..ఈ లింగావిష్కరణ సందర్భంగా నాగాభరణం ఏర్పాటు చేసిన అనంతరం వచ్చిన భక్తులకు భక్తి శ్రద్దలతో ప్రసాదాలు అందించి ఉచిత భోజన సదుపాయాలు ఏర్పాటు చేసారు..

## గుండుకేదురుగా గుండె నిలిపేను ఆంధ్రకేసరి



**నంద్యాల క్రైం, ఆగష్టు 23, ప్రభాతవార్త:** గుండుకేదురుగా గుండె నిలిపి తెలుగు వారి రాష్ట్రం కోసం అమరుడయ్యారని ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో టంగుటూరి వీరేశలింగం పంతులు జయంతిని పురష్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ టంగుటూరి ప్రకాషం పంతులు సర్వత్యాగ నిరతిని, దేశభక్తిని నిరా ఓడంబరతను ప్రజాసంక్షేమాన్ని దృష్టిలోపెట్టుకున్నారన్నారు. ఆయనను ప్రతిఒక్కరు ఆదరంగా తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు, స్పెషల్‌బ్రాంచి డిఎస్పీ సంతోష్, విర్ డిఎస్పీ రంగముని, ఆర్ఐ సుధాకర్, ఆర్ఎస్ఐలు జిల్లా పోలీస్ కార్యాలయం ఏఏఓ నిజాముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తు

:- కైరుప్పులలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



**ఆస్పరి, ఆగష్టు 23,ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తు అని మాజీ ఎమ్మెల్యే, ఆలూరు టిడిపి ఇంచార్జ కోట్ల సుజాతమ్మ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కైరుప్పులలో భవిష్యత్తుకు గ్యారెంటీ ,మహిళా శక్తి కార్యక్రమాన్ని టిడిపి మండల కన్వీనర్ పరమారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ఎన్నికల మేనిఫెస్టోలో చంద్రబాబు పొందుపరిచిన అంశాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో జరుగుతున్న దౌర్జన్యాలు, అరాచకాలపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, రాష్ట్ర అభివృద్ధి కోసం తెదేపా మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుతున్నారని తెలిపారు. మహాశక్తి పథకం కింద 18ఏళ్ల నిండిన స్త్రీకి ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500లు, తల్లికి వందనం పథకం కింద మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదివితే వారందరికి ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేలు, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్‌సిలిండర్లు ఉచితం, ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలందరికి టికెట్టులేని ప్రయాణం తదితర పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కుమ్మరి బాబు, మాజీ ఎంపిపి కృష్ణయాదవ్, డైరెక్టర్ గోవిందు, ఎంపిటిసిలు నరసన్న, రహంతుల్లా, నాయకులు రవి, ప్రకాష్‌రెడ్డి, శేషిరెడ్డి, రామకృష్ణ, వీరేష్, మల్లికార్జున, బసవరాజు, సతీష్‌కుమార్, గోవిందు, మునిస్వామి, హనుమంతరెడ్డి, రసూల్, శ్రీనివాసులు, నారాయణ, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు సిద్దు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.